జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :226 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 01 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక


ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజీ |
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

# ఆకాంక్షలు తీరేలా.. అమరావతి



**అన్ని వర్గాలూ గర్వంగా చెప్పుకొనేలా రాజధానిని నిర్మిస్తాం**
**పనుల పునఃప్రారంభ వేడుకకు కూటమి శ్రేణులు కదిలిరావాలి**
**ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు**
**మోదీ పర్యటనపై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలతో టెలికాన్ఫరెన్స్**

**'తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, కర్ణాటక వాళ్లు మా బెంగళూరు, తమిళనాడు వాసులు మా చెన్నై అంటారు. మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పేలా రాజధానిని నిర్మిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.**

అమరావతి: 'తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, కర్ణాటక వాళ్లు మా బెంగళూరు, తమిళనాడు వాసులు మా చెన్నై అంటారు. మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పేలా రాజధానిని నిర్మిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలూ తీరే విధంగా రాజధాని నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి పర్యటన నేపథ్యంలో తెదేపా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలు, బూత్‌స్థాయి కార్యకర్తలతో ఆయన బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'వైకాపా ప్రభుత్వంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం. దీంతో తెదేపా, జనసేన, భాజపా కూటమిని ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారు. ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రాజధానికి భూములు సమీకరించాం. రాష్ట్ర భవిష్యత్తు కోసం రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో అమరావతిని నిర్వీర్యం చేశారు. రాష్ట్ర ప్రజలు, రాజధాని రైతుల పోరాటానికి ఇప్పుడు ఫలితం లభించింది' అని అన్నారు. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు

'కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధానికి ప్రపంచ బ్యాంకు, ఏడీబీ రుణం ఇచ్చాయి. రాజధాని స్వయం ఆధారిత ప్రాజెక్టు. మూడుఏళ్లలోనే మౌలిక సదుపాయాలన్నీ కల్పిస్తాం. అమరావతి నిర్మాణం ద్వారా వచ్చే ఆదాయంతో రాష్ట్రంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు' అని వివరించారు. హైదరాబాద్ అభివృద్ధిలో తెదేపా పాత్ర చెరగనిదని గుర్తు చేశారు. హైదరాబాద్ వల్లే తెలంగాణ రాష్ట్రానికి ఆదాయం వస్తోందని అన్నారు.ఏపీకే దేశంలో అత్యధిక పెట్టుబడులు

'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2న రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమానికి వస్తున్నారు. రాజధానిలో చేపట్టే రూ.49,040 కోట్ల పనులకు శంకుస్థాపన చేస్తారు. దీనితో పాటు రాష్ట్రంలోని డీఆర్‌డీవో, డీపీఐఐటీ, ఎన్‌హెచ్‌ఏఐ, రైల్వేకు సంబంధించి రూ.57,962 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని తెదేపా శ్రేణులతో పాటు జనసేన, భాజపా కార్యకర్తలు కదిలిరావాలి' అని చంద్రబాబు పిలుపునిచ్చారు. 'ఆర్థిక కష్టాలున్నా.. ఈ 10 నెలల్లో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టాం. పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేస్తాం. విశాఖపట్నంలో టీసీఎస్ స్థాపన ద్వారా భారీగా ఉద్యోగాలు లభిస్తాయి. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకెళ్తున్నాయి. భోగాపురం విమానాశ్రయాన్ని కూడా శరవేగంగా నిర్మిస్తున్నాం. శ్రీసిటీలో ఎల్‌జీ కంపెనీ రూ.5 వేల కోట్లతో పెట్టుబడులు పెట్టనుంది. దేశంలో అత్యధిక పెట్టుబడులు మన రాష్ట్రానికే వస్తున్నాయి. రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు స్వర్ణాంధ్ర విజన్-2047 రూపొందించుకున్నాం. అన్ని ప్రాంతాల అభివృద్ధే ఎన్డీయే లక్ష్యం' అని వివరించారు. ఉర్సాపై తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలి

'విశాఖలో ఉర్సా కంపెనీ పెట్టుబడులు పెట్టేందుకు ఎకరం భూమి రూ.కోటి, రూ.50 లక్షలకు కేటాయించాం. 99 పైసలకే ఇచ్చామని వైకాపా నాయకులు తప్పుడు ప్రచారం చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసి, తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి. సాక్షి మీడియాలో ఎప్పుడూ తప్పుడు వార్తలు రాస్తారు. వైకాపా నేతలు చేసిన తప్పులు ఎవరూ చేయలేదు. మద్యం, ఇసుక,

గనులు, భూములు ఇలా అన్నింటిలోనూదోచుకున్నారు' అని మండిపడ్డారు.వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం'వచ్చే నెలలోనే అన్నదాత, తల్లికి వందనం పథకాలు ప్రారంభిస్తాం. కార్యకర్తల మనోభావాలకు

విరుద్ధంగా ఏ నాయకుడూ

వ్యవహరించడానికి వీల్లేదు. ప్రభుత్వానికి ఎంత ప్రాధాన్యం ఇస్తానో.. కార్యకర్తలకు కూడా అంతే ఇస్తా. కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించేందుకు నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్నాం. జిల్లాల పర్యటనకు వెళ్లిన సమయంలో

ఇప్పటికే 8 నియోజకవర్గాల కార్యకర్తలతో నేరుగా సమావేశమయ్యాను. పార్టీకి కార్యకర్తలే మూలస్తంభాలు. కడపలో మహానాడును ఘనంగా నిర్వహించుకుందాం. ఏ ఎన్నికలు జరిగినా ఎన్డీయేనే గెలవాలి. ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో మూడు పార్టీల కార్యకర్తలూ పాల్గొనాలి' అని వెల్లడించారు. భక్తులకు అంతరాయం కలుగుతుందని సింహాచలం వెళ్లలేదు'సింహాచలంలో గోడకూలి ఏడుగురు భక్తులు చనిపోవడం బాధాకరం. సంఘటన స్థలానికి వెళ్దామంటే భక్తుల దర్శనాలకు అంతరాయం కలుగుతుందని స్థానిక నేతలు చెప్పారు. దీంతో అమరావతి నుంచే సమీక్షించాను. బాధిత కుటుంబాలను మంత్రులు పరామర్శించి.. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఉదయం నుంచి ఇతర కార్యక్రమాలు రద్దు చేసుకుని ఘటన అనంతర పరిస్థితులను పర్యవేక్షించాను' అని చంద్రబాబు వివరించారు.





## సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి

**ఘటనపై మంత్రులు..,అధికారులతో టెలికాన్ఫరెన్స్**
**సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం**
**మృతుల కుటుంబాలకు 25లక్షల పరిహారం ప్రకటన**
**ప్రమాదంపై విచారణకు ముగ్గురు సభ్యులతో కమిటీ**
**78 గంటల్లో నివేదిక ఇవ్వాలని సింఎం ఆదేశం**

ఆకాంక్షలు తీరేలా.. అమరావతి'తెలంగాణ ప్రజలు మా హైదరాబాద్, కర్ణాటక వాళ్లు మా బెంగళూరు, తమిళనాడు వాసులు మా చెన్నై అంటారు. మన రాష్ట్ర ప్రజలు కూడా మా అమరావతి అని గర్వంగా చెప్పేలా రాజధానిని నిర్మిస్తాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.

# జనాభా లెక్కలతోనే కులగణన




**జనాభా లెక్కలతోనే కులగణన**
**కేంద్రకేబినేట్ కీలక నిర్ణయం**
**సరిహద్దు ఉద్రిక్తతలో పాటు పలు అంశాలపై చర్చ**
**వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్**
**పలు రాష్ట్రాల్లో సర్వే అస్పష్టతగా ఉందని వ్యాఖ్య**

న్యూఢిల్లీ,ఏప్రిల్30(ఆర్ఎన్ఎ): దేశంలో కులగణనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే జనాభా లెక్కలతో పాటు కులగణన చేపట్టాలని నిర్ణయించింది. జనాభా లెక్కల్లోనే కులగణను చేర్చుతామని కేంద్రం ప్రకటించింది. కులగణన పేరుతో కాంగ్రెస్ సర్వే చేయించిందని, ఆయా రాష్ట్రాల్లో చేపడుతున్న సర్వేల్లో పారదర్శకత లేదని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. నేడు కేంద్ర కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీనిసూపర్ కేబినెట్‌గా వ్యవహరిస్తారు. బుధవారం జరిగిన భేటీలో కులగణనకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కులగణన అంశం కేంద్రం పరిధిలోకి వస్తున్నప్పటికీ.. కొన్ని రాష్ట్రాలు మాత్రం సర్వేల పేరుతో వాటిని నిర్వహించాయన్నారు. ముఖ్యంగా విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రాజకీయ కారణాల వల్ల వాటిని చేపట్టారని విమర్శించారు. ఇందులో పారదర్శకత లేదన్నారు. కేవలం రాజకీయకారణాలతో చేసినందున స్పష్టత లేదన్నారు. అందుకే తదుపరి దేశవ్యాప్తంగా చేపట్టే జనాభా లెక్కల ప్రక్రియలో కులగణనను చేర్చి పారదర్శకంగా చేపట్టాలన్నదే మోదీ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. దేశ రక్షణకు సంబంధించి ముఖ్యంగా దృష్టిపెట్టిన కేంద్ర మంత్రివర్గం ఈ అంశంతో పాటు, దేశ వ్యాప్తంగా, వివిధ రాష్ట్రాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి కూడా నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. జనాభా లెక్కల్లో భాగంగా కులగణన కూడా చేస్తామని కేంద్రం పేర్కొంది. పారదర్శకంగా కులగణన జరగాలని కేంద్రం భావిస్తోంది. ఇందు కోసం సర్వేలపై ఆధారపడకుండా జనాభాలెక్కలలోనే ఈ విషయం నిర్ధారణ చేసుకుంటే సామాజిక సమతుల్యతకు ఆస్కారం లభిస్తుందని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. వివిధ రాష్ట్రాల్లోని కాంగ్రెస్ సర్కార్లు తీసుకొచ్చే సర్వేలు చాలా లోపభూయిష్టంగా ఉన్నాయని, దీని వల్ల సమాజ శ్రేయస్సు దెబ్బతినే అవకాశం ఉందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అందుకే తదుపరి జనాభా లెక్కల్లో కుల సర్వేను కూడా చేర్చాలని కేబినెట్ తీసుకున్న నిర్ణయం చారిత్రకమని అశ్విని వైష్ణవ్ అన్నారు. ఏప్రిల్ 2020లోనే జనాభా లెక్కలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడిన విషయం తెలిసింది. భారత్-పాకిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. గత రెండు రోజులుగా దిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం ప్రధాని మోదీ నేతృత్వంలో రక్షణమంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, త్రివిధ దళాధిపతులతో సమావేశం జరిగింది. ఇదే క్రమంలో బుధవారం భద్రతపై కేబినెట్ కమిటీ, అనంతరం రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ జరిగింది.



## క్షతగాత్రులకు మంత్రి అనిత పరామర్శ

**మృతుల కుటుంబాలకు కోటి పరిహారం డిమాండ్**

విశాఖపట్టణం:సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటనతో పలు కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఇక కేజీహెచ్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాలను హోంమంత్రి అనిత పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.కోటి పరిహారం ప్రకటించాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. బాధిత కుటు-ంబాలు రూ.కోటి నష్టపరిహారం అడుగుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మృతుల కుటు-ంబాలకు న్యాయం జరిగేలా జిల్లాల్లోని ఎమ్మెల్యేలమంతా బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం.. కుటు-ంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిందని తెలిపారు. అంతేకాకుండా పిల్లల్ని ప్రభుత్వపరంగా చదవిస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబాలకు అప్పగిస్తామని తెలిపారు. గోడ కూలిన ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ-వేసిందని.. 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలతో పాటు- క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అనిత హెచ్చరించారు.

## వైభవంగా దేవినేని కుమారుడి వివాహం



# కులగణన సర్వే చారిత్రక నిర్ణయం



**హైదరాబాద్:** దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతోపాటు- కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సాహసోపేత నిర్ణయం తీసుకున్న ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశవ్యాప్తంగా ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగబోతోందని, అత్యంత శాస్త్రీయంగా కేంద్రం నిర్వహించే ఈ సర్వేలో కులాల వారీగా ఎంత జనాభా ఉందో నిక్కచ్చిగా తెలుతుందని.. తద్వారా ఏ కులానికి నష్టం వాటిల్లకుండా రిజర్వేషన్ల అమలులో న్యాయం జరిగే అవకాశముందని వివరించారు.

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాంగ్రెస్ విజయమంటూ ఆ పార్టీ నేతలు ప్రచారం చేసుకోవడం సిగ్గు చేటని అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ కుల గణనకు వ్యతిరేకి. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఏనాడూ దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించకపోవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. జనగణన సమయంలో కూడా కులాన్ని చేర్చలేదుని.. కులగణన చేపట్టాలంటూ 2010లో దేశవ్యాప్తంగా చాలా రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తే ఈ అంశంపై మంత్రుల బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియమించింది. కానీ, కుల గణనకు బదులుగా సర్వే మాత్రమే నిర్వహించాలని నిర్ణయించిందే తప్ప శాస్త్రీయ పద్ధతిలో కులగణన నిర్వహించనే లేదు. కేవలం ఓటు- బ్యాంకు రాజకీయాల కోసమే కులగణన అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతుందే తప్ప ఆ పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. మోడీ సర్కార్ నిర్ణయం కాంగ్రెస్ ఘనతే అయితే డూప్లికేట్ గాంధీల ఏలుబడిలో కులగణన ఎందుకు చేయలేదో సమాధానం రాహుల్ గాంధీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.

తెలంగాణసహా కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన ఈ కులగణన సర్వేలో పారదర్శకత లేనేలేదని అన్నారు. రాజకీయ లబ్ది కోసమే సర్వేలు నిర్వహిస్తూ తమకు అనుకూలమైన కులాల జనాభా పెంచుతూ, ఇతర కులాల జనాభాను తగ్గించే చూపే ప్రయత్నం చేశాయని.. తద్వారా సమాజంలో కులాల మధ్య కుమ్ములాటలు, అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ- రాబోయే జనాభా లెక్కింపులో కుల గణనను చేర్చాలని ఈరోజు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. కేంద్ర నిర్ణయాన్ని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు, కుల సంఘాలు, మేధావులు, విద్యావేత్తలు స్వాగతిస్తూ సహకరించాలని విజ&ఙప్తి చేస్తున్నట్లు- తెలిపారు.

## నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణ

హైదరాబాద్: హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ పునః వ్యవస్థీకరణలో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త నిర్ణయాలు, వాటి వివరాలను నగర పోలీస్ కమిషన్ సివి ఆనంద్ తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు కమిషనరేట్ ను 35 సంవత్సరాల తర్వాత పోలీసు పునః వ్యవస్థీకరణ చేయడానికి ఉత్తర్వులు చేసారు. ఈ క్రమంలో పలువురు సిఐలను భారీగా బదిలీ చేశారు. కొత్త ఉత్తర్వుల ప్రకారం రెండు అదనపు లా అండ్ ఆర్డర్ జోన్‌లు (సౌత్ ఈస్ట్,సౌత్ వెస్ట్), 11 కొత్త లా అండ్ ఆర్డర్ డివిజన్‌లు, ఒకటి అదనపు ట్రాఫిక్ జోన్ (ట్రాఫిక్ 3), మరో 11 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 71), 13 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లు (మొత్తం 31) ఏర్పాటు చేసినట్లు- తెలిపారు. అలాగే నగరంలో ఉన్న 7 జోన్‌లకు 7 మహిళా పోలీస్ స్టేషన్‌లతో మహిళా భద్రతా విభాగం, ప్రత్యేక సైబర్ క్రైమ్ యూనిట్, ఐటీ- వింగ్, నార్కోటిక్స్ వింగ్ ఏర్పాటు చేసారు. ఈ మార్పుల కోసం అదనంగా 1200 మంది సిబ్బందిని మంజూరు చేసారు. గత 2 సంవత్సరాలుగా, పోలీసు స్టేషన్ హద్దులపై అలాగే కొత్త పోలీస్ స్టేషన్‌లకు వెళ్లడంలో ఎదురవుతున్న సమస్యలపై ప్రజల నుండి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. ట్రాఫిక్ పోలీసులకు, లా అండ్ ఆర్డర్ పోలీసులకు కొన్ని ప్రాంతాలలో అధికార పరిధిపై గందరగోళం ఉండటం, సైబర్ క్రైమ్ వింగ్‌ను మరింత బలోపేతం చేయవలసిన అవసరం ఉందని చర్చించి నివేదించడంతో ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వం పై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా మొత్తం హైదారాబాదు సిటీ పోలీసుకు మంజూరైన 17,020 మంది సిబ్బందిని అంతర్గత సర్దుబాటు, పునః కేటాయింపులు మార్పులతో ప్రతి పాదనలు ప్రభుత్వానికి పంపారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదించింది. ఈ మార్పుల వలన రాబోయే పదేళ్ల వరకు హైదరాబాద్ నగర పోలీసులు బాగా పనిచేయటానికి అనుకూలంగా ఉంటుందని సిపి తెలిపారు. హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో 72వ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌గా టోలిచౌకి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసారు. ఇంతకు ముందు ఉన్న ఫిల్మ్‌నగర్ పిఎస్, మెహదీపట్నం పిఎస్ , గోల్కొండ పిఎస్ పరిధిలో ఉన్న కొన్ని ప్రాంతాలను ఇప్పుడు కొత్తగా ఏర్పాటు- చేసిన టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకువచ్చారు. స్థానిక ప్రజలు తొందరగా గుర్తు పట్టడానికి వారికి అనువుగా ఒకటి లా అండ్ ఆర్డర్ డివిజన్ పేరు, మూడు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లకు స్థానికంగా ప్రసిద్ధి చెందిన అలాగే స్థానిక సూచనలను ప్రతిబింబించేలా పేర్లు మార్చారు. గోల్కొండ డివిజన్‌ను ఇప్పుడు టోలిచౌకి డివిజన్ గాను, సెక్రటేరియట్ పిఎస్‌ను లేక్ పిఎస్‌గా ను, హుమాయున్ నగర్ పిఎస్‌ను మెహదీపట్నం పిఎస్ గాను, షాహినాయత్ గంజ్ పిఎస్‌ను గోషామహల్ పిఎస్‌గా పేరు మార్చారు.

లా అండ్ ఆర్డర్ డివిజన్ల ప్రకారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల హద్దులు ఉండాలని ప్రస్తుతము ఉన్న మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, నారాయణగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లను తీసేశారు. ఆగాగే ప్రస్తుతం ఉన్న లా ఆండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ల పరిధి ప్రకారం వాటికి సంబంధించిన ఏరియాల్లో పనిచేయడానికి ట్రాఫిక్ నాంపల్లి పీఎస్, ట్రాఫిక్ అంబర్‌పేట్ పీఎస్, ట్రాఫిక్ లంగర్ హౌస్ పీఎస్, ట్రాఫిక్ బహదూర్‌పుర పీఎస్, ట్రాఫిక్ నల్లకుంట పీఎస్‌ల పేర్లు మార్చి ట్రాఫిక్ గాంధీ నగర్ పీఎస్, ట్రాఫిక్ ఉస్మానియా యూనివర్సిటీ- పీఎస్, ట్రాఫిక్ కుల్సుంపుర పీఎస్, ట్రాఫిక్ ఛత్రినాకా పీఎస్, ట్రాఫిక్ సైదాబాద్ పీఎస్ లుగా పేర్లు మార్చారు.

యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏర్పాటు చేసారు. ఇందుకోసం ఒక ఇన్స్పెక్టర్, 8 సిబ్బంది

ఏర్పాటు- చేయగా.. జువెనైల్ బ్యూరో యూనిట్ కు – ఒక ఇన్స్పెక్టర్ తో 7 మంది సిబ్బంది ఉంటారు అని తెలిపారు. అలాగే ప్రతి లా అండ్ ఆర్డర్ జోన్‌లో ఒక సైబర్ క్రైమ్ సెల్‌లను ఏర్పాటు- చేసారు. ప్రస్తుత, భవిష్యత్ పోలీసింగ్ అవసరాలకు తగిన విధంగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాలకు మంజూరైన సిబ్బంది సంఖ్యతో బలోపేతం చేశారు. పునర్వ్యవస్థీకరణలో జరిగిన మార్పులు అధికార పరిధి పటాలు, సంప్రదింపు, పోలీసు స్టేషన్ వివరాలు, పోలీస్ స్టేషన్ స్థానాలు త్వరలో హైదరాబాద్ సిటీ- పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచబడతాయని ఆనంద్ తెలిపారు.

## గ్రూప్-1పై సింగిల్ బెంచ్ విచారణ

హైదరాబాద్: గ్రూప్-1 పరీక్షల వ్యవహారంపై హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాసనం సైతం బుధవారం విచారణ జరిపింది. పిటిషనర్ల తరఫు న్యాయవాదులు తమ వాదనలు వినిపిస్తూ.. వరుస హాల్‌టికెట్ల వారికి ఒకే మార్కులు వచ్చాయని, నిర్దేశించిన సమయానికి ప్రొవిజనల్ మార్కుల జాబితా ఇవ్వలేదని కోర్టుకు వివరించారు. 20 రోజుల తర్వాత తుది మార్కులు వెల్లడించారని, ఆ 20 రోజుల్లో అవకతవకలు జరిగాయనే అనుమానంగా ఉందన్నారు. పిటిషనర్ల వాదనలు విన్న ధర్మాసనం.. మూల్యాంకన ప్రక్రియ గురించి టీజీపీఎస్సీని వివరాలు అడిగి తెలుసుకుంది. తెలుగులో రాసిన అభ్యర్థులకు ఎలా మార్కులు వేశారని ప్రశ్నించింది. తెలుగులో రాస్తే తక్కువ మార్కులేశారన్న ఆందోళన ఉంది. జవాబులకు సంబంధించి ఏదైనా కీ పేపర్ ఉంటుందా? తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల కీ ఇచ్చారా?' అంటూ టీజీపీఎస్సీకి ప్రశ్నలు సంధించింది. కాగా.. కమిషన్ స్పందిస్తూ ఎవాల్యుయేటర్లకు ఎలాంటి కీ ఇవ్వలేదని తెలిపింది. రాతపూర్వక పరీక్ష కావడంతో కీ ఇవ్వడం కుదరదని, జవాబు పత్రాలు దిద్దిన వారు ఆయా సబ్జెక్టుల్లో నిపుణులని కోర్టుకు వివరణ ఇచ్చింది. అయితే, తెలుగులో ఎంతమంది రాశారో, ఎంత మంది ఎంపికయ్యారో వారి వివరాలు ఇవ్వాలని టీజీపీఎస్సీని కోర్టు ఆదేశించింది. ఈ పరీక్షతోపాటు- గత గ్రూప్-1 అభ్యర్థుల సమాచారం కూడా ఇస్తామని టీజీపీఎస్సీ తెలిపింది. చాలా ఏళ్లుగా నిరుద్యోగులు గ్రూప్ - 1 కోసం ఎదురుచూస్తున్నారని, ఆలస్యం లేకుండా విచారణ ముగించాల్సి ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## వైభవంగా దేవినేని కుమారుడి వివాహం





విజయవాడ: తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడి వివాహ వేడుక ఘనంగా జరిగింది. నగర శివారు కంకిపాడులో జరిగిన ఈ వేడుకకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ, ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్ తో పాటు- తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. నూతన వధూవరులు నిహార్, సాయి నర్మదలను వారు ఆశీర్వదించారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి విజయవాడ చేరుకున్న రేవంత్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద ఏపీ మంత్రులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్దన్‌రెడ్డి స్వాగతం పలికారు. రేవంత్, మంత్రి నారా లోకేశ్ కలిసి వివాహ వేడుక వద్దకు వచ్చారు.

## తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు

న్యూఢిల్లీ:తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో అసెంబ్లీ నియోజకవర్గాల సంఖ్య పెంపు విషయంలో సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ విషయంపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టి, తీర్పును రిజర్వు చేసింది. ఈ కేసు రాజకీయ, రాజ్యాంగ దృష్ట్యా రెండు రాష్ట్రాలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా నిలిచింది.

ఆంధ్రప్రదేశ్ రీ ఆర్గనైజేషన్ యాక్ట్, 2014లోని సెక్షన్ 26 ప్రకారం, ఏపీ, తెలంగాణలో అసెంబ్లీ సీట్ల సంఖ్యను పెంచాలని చట్టం సూచిస్తుంది. ఈ నిబంధన అమలు చేయాలని కోరుతూ డాక్టర్ కె. పురుషోత్తమ్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ చట్టం ప్రకారం, రెండు రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల, రాజకీయ ప్రాతినిధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సంఖ్యను సమీక్షించి పెంచాల్సి ఉంటుంది. అయితే, గత కొన్నేళ్లుగా ఈ నిబంధన అమలు కాకపోవడంతో ఈ పిటిషన్ దాఖలైంది.

డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి తన పిటిషన్‌లో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం సెక్షన్ 26ను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ఈ నిబంధనను అమలు చేయాలని కేంద్రానికి, ఎన్నికల సంఘానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ విషయంపై గతంలో కూడా సుప్రీంకోర్టులో చర్చలు జరిగినప్పటికీ, తాజా విచారణ అంశం చర్చనీయాంశంగా మారింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కె.సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విస్తృతంగా వాదనలు చేసింది. పిటిషనర్ తరఫున వాదిస్తూ, రెండు రాష్ట్రాల్లో జనాభా వృద్ధి, భౌగోళిక అవసరాల ఆధారంగా అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచడం తప్పనిసరి అని ప్రస్తావించారు. ఏపీలో ప్రస్తుతం 175 అసెంబ్లీ సీట్లు-, తెలంగాణలో 119 సీట్లు- ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచితే, ప్రజాప్రతినిధుల సంఖ్య పెరిగి, రాజకీయ ప్రాతినిధ్యం మరింత సమర్థవంతంగా ఉంటుందని వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున వాదనలు విన్న ఎన్నికల సంఘం తమ స్థానాన్ని సమర్థించుకుంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 170 ప్రకారం, 2026 తర్వాత జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని వారు వాదించారు. అంతకుముందు సీట్ల పెంపు కోసం రాజ్యాంగ సవరణ అవసరమని, ఇది సంక్లిష్టమైన పక్రియ అని పేర్కొన్నారు.

## తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్



హైదరాబాద్: భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు. ప్రభుత్వ తప్పిదాలు సరిదిద్దేలా ప్రతిపక్ష వ్యవస్థ ఏర్పాటు- చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు- న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీారెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీారు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీారు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీా కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీాద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. మేము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీారు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.

## సిఎస్‌గా రామకృష్ణారావు బాధ్యతలు స్వీకరణ

### అభినందనలు తెలిపిన మాజీ సిఎస్ శాంతికుమారి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి పదవీవిరమణ చేయడంతో.. రామకృష్ణారావును ప్రభుత్వం నూతన సిఎస్ గా నియమించింది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి రామకృష్ణారావు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వచ్చే ఆగస్టులో ఆయన పదవీ విరమణ చేయనున్నారు. ఆయన తన సర్వీసులో నల్లగొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు జిల్లా కలెక్టర్‌గా, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ జనరల్‌గా, 2016 నుంచి ప్రణాళిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేశారు. 2021 నుంచి ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న కుడ్లిగి రామకృష్ణారావు బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సిఎస్ శాంతికుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. కొత్త సిఎస్‌కు ఆమె అభినందనలు తెలిపారు.

## డిగ్రీలు వస్తున్నా...స్కిల్స్ ఉండడం లేదు

హైదరాబాద్: ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉండటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుదవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీ÷-న్ ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కీల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కీల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు- చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరించందన మాట్లాడుతూ స్కిల్ -ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు

# సింహాచలం ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి



అమరావతి: సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి చెందడంపై ఏపీ సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను కలచివేసిందన్నారు. భారీ వర్షాలతో గోడ కూలడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడి పరిస్థితిపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మాట్లాడినట్లు చెప్పారు. గాయపడిన వారికి చికిత్స అందించాలని ఆదేశించామన్నారు. సహాయకచర్యలపై ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఈ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించేందుకు ముఖ్యమంత్రి కేజీహెచ్‌కు వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు పోలీసులు భద్రత ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. మరోవైపు సింహాచలం ఘటన పై మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు, గాయపడిన వారికి రూ.3లక్షల చొప్పున పరిహారం అందజేయాలని సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రులు అనిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, ఎంపీ భరత్, సింహాచల దేవస్థాన అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు. ప్రమాదం జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయంపై సీఎం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు ఆయన ఆదేశించారు. మరోవైపు గోడ కూలిన ప్రదేశంలో శిథిలాలను వెంటనే తొలిగించి భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. సింహాచలం ఘటనపై ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశానికి డీజీపీ, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఘటన జరిగిన తీరు, బాధితులకు అందుతున్న సాయంపై అధికారులు సీఎంకు వివరించారు. దీనిపై విచారణకు ముగ్గురు ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ-లో పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్, ఈగల్ చీఫ్ ఆకె రవికృష్ణ, ఇరిగేషన్ శాఖ ఇంజినీరింగ్ ఇన్‌చీఫ్ వెంకటేశ్వరరావును సభ్యులుగా చేర్చారు. 72 గంటల్లో ప్రాథమిక నివేదిక అందజేయాలని కమిటీని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

# ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం.ధాన్యం రాశుల దగ్గర రైతుల పడిగాపులు... పట్టించుకోని మంత్రులు.

**ఉదయం న్యూస్ వనపర్తి**



సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి. మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు. ఈ ప్రభుత్వ హయాములో రైతుల దీనస్థితి హృదయ విదారకంగా ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ ,సాగునీళ్ళు సరిగా రాకున్నా కష్టపడి పండించుకున్న ధాన్యం సకాలములో కొనుగోలు జరగక రైతులు ఐ.కే.పి,పి.ఏ.సి.ఎస్ తదితర కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. యాసంగి పంటలో ఎటువంటి తేమగాని,తరుగుకాని ఉండదు కానీ అధికారులు తేమ ఉందని కొన్నిరోజులు,తాళ్ళు ఉందని కొన్నిరోజులు, గన్ని బ్యాగులు లేవని కొన్నిరోజులు,లారీలు రాలేదని కొన్ని రోజులు రైతులను నానా ఇబ్బందిపెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు.

ప్రభుత్వం కొత్త గన్ని బ్యాగులు కొనుగోలు చేశామని చెబుతున్న క్షేత్రస్థాయిలో నాసిరకం బ్యాగుల వాడకం వల్ల అక్కడ కూడా రైతులు తరుగు కోల్పోవడం తో పాటు తేమ,తాళ్ళు అంటూ తరుగు కోల్పోవడంతో రైతులు తీవ్ర నష్టం ఎదురుకుంటున్నారని అన్నారు. రైతులు తూకం అయిపోగానే వాళ్ల పని అయిపోతలేదని బ్యాగులు నింపి ట్రాన్స్పోర్ట్ వరకు ఆగాలివస్తుందని వారికి సరిఅయిన సమయం అధికారులు చెప్పకపోవడం వల్ల రైతులు అన్ని పనులు వదులుకొని అక్కడ ఉండాల్సి వస్తుందని ఇప్పటికైనా మంత్రులు,అధికారులు వెంటనే స్పందించి సకాలములో మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు అండగా నిలిచిన కె.సి.ఆర్ గారిని వదులుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు హరిగోసా పడుతున్నారని ఘాటుగా విమర్శించారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,ఇమ్రాన్,నారాయణ నాయక్, మాజీద్,శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష ఐక్యవేదిక



**ఉదయం న్యూస్ వనపర్తి.**

నాగవరంలో TUF IDC నిధులను ఇష్టానుసారంగా అధికారులు, కాంట్రాక్టర్లు దుర్వినియోగం చేస్తున్నారు. కాంట్రాక్టర్లపై,అధికారులపై చర్యలు తీసుకోవాలి. అఖిలపక్ష ఐక్యవేదిక వనపర్తి.

10 వవార్డు (నాగవరం) సందర్శించిన ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, టఫ్ ఐ డి సి నిధులతో ఈమధ్య కాలువలు రోడ్లు వేస్తున్న అధికారులు సరైన ఎస్టిమేట్లు లేకుండా కాలువలు, రోడ్లను నిర్మిస్తూ, ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారని, నిధులు దుర్వినియోగం చేస్తున్నారనీ , ప్రజలు తెలుపుతున్నారని , అవసరమైన చోట కాకుండా ఇస్తానుసారంగా కాంట్రాక్టర్ లు వేస్తున్నారని ఇసుక లేకుండానే దస్తుతో రోడ్లు వేస్తున్నారని అక్కడి ప్రజలు వాపోతున్నారని తెలిపారు. మెయిన్ రోడ్డుకు లింకు లేకుండానే విడిచిపెట్టి వేస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్లోపూ ఉన్నచోట విడిచి పెడితే ప్రజలు ఆ ఎత్తు పై వెళ్ళటానికి కిందపడి ఆసుపత్రుల పలు అవుతున్నారని వాపోతున్నారనీ సతీష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్ తో పాటు వెంకటేశ్వర్లు గౌడ్ యాదయ్య సతీష్ శివకుమార్ కృష్ణయ్య రాములు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశైలం మల్లన్న హుండీల లెక్కింపు



**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



మంగళవారం రోజున జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.3,61,42,016/- నగదు రాబడిగా లభించింది.కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 28 రోజులలో (01.04.2025 నుండి 28.04.2025 వరకు) సమర్పించడం జరిగింది.అలాగే ఈ హుండీలో 105 గ్రాముల 400 మిల్లీగ్రాముల బంగారు, 4 కేజీల 860 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా 644 యుఎస్ఏ డాలర్లు, 50 సౌది అరేబియా రియాల్స్, 1- కువైట్ దినార్, 115- యుఏఈ దిర్హామ్స్, 670 యుకే పౌండ్స్, 54 - సింగపూర్ డాలర్లు, 25 - కెనడా డాలర్లు, 40 %-% సౌత్ ఆఫ్రికా రాండ్స్, 5- ఘనా సీడీస్, 2000- సెంట్రల్ ఆఫ్రికా ఫ్రాంక్స్, 100- ఓమన్ బైసా మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత కోచింగ్ ఎంతో ఉపయోగకరం

## కడప జిల్లా విద్యాశాఖాధికారి షేక్ శంషుద్దీన్

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



యుటిఎఫ్ చే నిర్వహించబడుతున్న ఉచిత కోచింగ్ డీఎస్సీ అభ్యర్థులకు వరం లాంటిదని కడప విద్యాశాఖాధికారి శంషుద్దీన్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం కడపలోని యుటిఎఫ్ భవన్ లో జరుగుతున్న డీఎస్సీ ఉచిత కోచింగ్ కు విచ్చేసి అభ్యర్థులకు సైకాలజీ తరగతి బోధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ కాలం తర్వాత మెగా డీఎస్సీ ని నిర్వహించడం, కేవలం 40 రోజులు మాత్రమే పరీక్షలకు సమయమున్న పరిస్థితులలో డీఎస్సీ అభ్యర్థులు వేలాది రూపాయలను వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు తరలి వెళ్లాల్సిన అవసరం లేకుండానే కడపలోని యుటిఎఫ్ భవన్లో యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా కోచింగ్ ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళుతున్న యుటిఎఫ్ ఎలాంటి లాభాపేక్ష లేకుండా నవతరం ప్రభుత్వ ఉపాధ్యాయులను తయారు చేయాలనే సంకల్పంతో కోచింగ్ ను నిర్వహిస్తున్నదన్నారు. ప్రభుత్వ విద్య నిరాధారణకు గురైతే పేద, బడుగు, బలహీనవర్గాల వారు ఉచితంగా విద్యనందుకునే అవకాశాన్ని కోల్పోతారన్నారు. డీఎస్సీ అభ్యర్థులు ప్రణాళికాబద్ధంగా చదివి, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళితే అద్భుత ఫలితాలను పొందవచ్చని పేర్కొన్నారువిద్య రంగ పరిరక్షణలో భాగంగానే విలువలతో కూడిన ఉపాధ్యాయ తరాన్ని సమాజానికి అందివ్వడం కోసం ఆర్థికంగా వెనుకబడిన డీఎస్సీ అభ్యర్థులకు వెసులుబాటు కల్పించేందుకు తెలుగు రాష్ట్రాల్లో ఉద్దండులైన అధ్యాపకుల చేత డీఎస్సీ ఉచిత కోచింగ్ ను నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని తెలిపారుఈ కార్యక్రమంలో డీఎస్సీ బోధకులు మస్తాన్, జిల్లా కార్యదర్శి సివి రమణ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్ బాబు, డిఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.



# మంచూరి సూర్యనారాయణ రెడ్డిని సన్మానించిన బద్వేల్ బిజెపి నాయకులు

**.బద్వేలు ఉదయం ప్రతినిధి**

నూతనంగా కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్గా ఎన్నికైనటువంటి మంచూరి సూర్యనారాయణ రెడ్డిని బద్వేల్ బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా టిడిపి సీనియర్ నాయకుడు అయినటువంటి మంచూరు సూర్యనారాయణ రెడ్డి కి డిసిసిబి చైర్మన్ పదవి రావడం మాకెంతో సంతోషంగా ఉందని బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ నాకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అటు పార్టీకి, ఇటు పదవికి మంచి పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో

బద్వేల్ అసెంబ్లీ కన్వీనర్ బిజి వేముల భాస్కర్ రెడ్డి, బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షుడు ధర్మిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, రూరల్ అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు తుడిమెళ్ళ వీరలక్ష్మి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ముఖం శ్రీనివాస్, అట్లూరు బిజెపి సీనియర్ కార్యకర్త ఆంజనేయులు, అట్లూరు బిజెపి సీనియర్ నాయకుడు ఉప్పత్తి రామకృష్ణారెడ్డి, సోషల్ మీడియా ఇన్చార్జ్ సంజీవరెడ్డి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు



**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**

దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) మంగళవారం రోజు రెయిన్ నృత్య అకాడమీ, ప్రకాశం జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద మంగళవారం రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.ఈ కార్యక్రమములో ఏకదంతాయ, శివాష్టకం, భో శంభో, శివతాండవం, హరహర శంకర, లింగాష్టకం, తదితర గీతాలకు, అష్టకాలకు జాహ్నవి, లాస్యప్రియ, దీక్షిత, భవ్యశ్రీ, భువనేశ్వరి తదితరులు నృత్యప్రదర్శన చేసారు.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్య కళారాధన వేదిక వద్ద కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి

# విద్యార్థుల యూనిఫామ్ ని పరిశీలించిన ఏపీసి

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



2025 -26 సంవత్సరానికి గాను విద్యార్థులకు సరఫరా చేస్తున్నా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థుల యూనిఫామ్ కిట్లును నంద్యాల జిల్లా ఏపీసీ ప్రేమంత కుమార్ బుధవారం నాడు బేతంచర్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న గోడౌన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మూడు జతల చొప్పున ప్రభుత్వం యూనిఫామ్ సరఫరా చేస్తుందని వాటి నాణ్యతను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వం అందిస్తున్న రాత పుస్తకాలు కూడా నాణ్యతతో కూడిన వాటిని అందించాలని సమయానికి విద్యార్థులకు అందించాలని మండల విద్యాశాఖ అధికారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లలిత తదితరులు ఉన్నారు.

# ఉన్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ కు కూలింగ్ వాటర్ ఫ్రిజ్ బహుకరణ

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 30**




: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని అన్న క్యాంటిన్ నందు భోజనం చేసేవారికి కూలింగ్ వాటర్ సదుపాయం కల్పించారు. స్థానిక వున్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు, డాక్టర్ వున్నం నాగ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో డ్రింకింగ్ వాటర్ ఫ్రీజ్ అందజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు హాజరై రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటీన్ వారికి ఫ్రీజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్, నాగుల గుడి దేవస్థానం అధ్యక్షులు గుదే నాగ సతీష్, పార్టీ సీనియర్ నాయకులు మద్దాళ్ళి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# అఖండ పల్నాటి రాజ్యాన్ని పాలించిన చక్రవర్తి

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 30**



: పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలోని గంగమ్మ దేవాలయం ఎదురు అలనాడు అఖండ పల్నాటి రాజ్యాన్ని పరిపాలించిన చక్రవర్తి అనుగురాజు యాదవ్ విగ్రహ ప్రతిష్ట కోసం భూమి పూజ మహోత్సవ కార్యక్రమం పిడుగురాళ్లలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనమండలి సభ్యులు మరియు టి. టి. డి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి తోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు యరపతినేని నిఖిల్ పాల్గొన్నారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో అనుగురాజు యాదవ్ విగ్రహ కమిటీ మెంబెర్స్ మరియు పిడుగురాళ్ల పట్టణ యాదవ్ సోదరులు పాల్గొన్నారు.



# శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



అధికారులకు సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తినా ఎల్లప్పుడూ అండగా ఉంటాం

పదవి విరమణ చేసిన పోలీసు అధికారులకు కమిషనర్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోల కార్యక్రమం.

సిద్ధిపేట్ కమీషనరేట్ పరిధిలో సుదీర్ఘంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులు.

పోచమల్ల శంకర, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్సై గజ్వేల్ 2 ఎస్ఐ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.

మహమ్మద్ ఇస్మాయిల్

సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎస్సై గౌరారం 2 ఎస్ఐ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 38 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.

నర్రా విజయ్ కుమార్, ఏఎస్ఐ పోలీస్ స్టేషన్ మద్దూర్ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ, వరకు అంచలంచలుగా పదవోన్నతి పొంది ఉమ్మడి వరంగల్ సిద్ధిపేట జిల్లాలో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్లో 34 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినారు.

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఆదేశానుసారం ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను అభినందించి సన్మాన పత్రం మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ. పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా సర్వస్ పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయడం జరుగుతుంది. ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని శు భాకాంక్షలు తెలియజేస్తు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్ పత్రాలు అందచేశారు. సిద్ధిపేట పోలీస్ విభాగంలో సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని తెలిపారు.

ఈ సమావేశంలో పదవీవిరమణ చేసిన పోలీస్ అధికారుల విధి నిర్వహణలో ఎదురైయిన అనుభవాను అడిషనల్ డీసీపీ అడిగి తెలుసుకున్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని కొనియాడారు. విధి నిర్వహణలో పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు. అత్యవసరం అయినప్పుడు రిటైర్డ్ అయిన పోలీస్ అధికారుల సేవలు వినియోగించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ధరణి కుమార్, ఏఎస్ఐ పద్మారావు, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# కొర్ర పంటకు మద్దతు ధర కల్పించాలి: ఏ.పీ రైతు సంఘం

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



కొర్ర పంటకు మద్దతు ధర కల్పించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బుధవారం నాడు ఏ.పీ రైతు సంఘం సభ్యులు జిల్లా కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యక్షుడు సుబ్బారాయుడు ఆధ్వర్యంలో బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్.ఎస్ రంగాపురం గ్రామంలో ఉన్న రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రైతులు వేసిన కొర్ర పంటను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ క్వింటా కొర్ర పంట 2007 రూపాయలకు మాత్రమే దళారులు కొనుగోలు చేస్తున్నారని, గత సంవత్సరం 7వేల రూపాయలు క్వింటా ధర పలికిందని ప్రభుత్వం జోక్యం చేసుకొని గత సంవత్సరం పలికిన ధరకే గిట్టుబాటు ధర కల్పించే విధంగా దళారులతో మాట్లాడి కొనుగోలు చేసుకునే విధంగా కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జలాల్, అహ్మద్, రఫీ, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం:

**ఖమ్మం ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు:ఎం. దానయ్య ఎస్సై పిసిఆర్ ఖమ్మం.కె.నాగరాజు ఏఎస్ఐ ఖమ్మం త్రీ టౌన్ పిఎస్.జె. కాంచన దేవి ఎల్ జి ఎస్ సీపీ కార్యాలయం,ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఆర్ ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆగమ పాఠశాల విద్యార్థుల అభినందన సమావేశం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



దేవస్థానం నిర్వహిస్తున్న వీరశైవాగమ పాఠశాలలో ప్రవేశం పొంది, మొత్తం 6 సంవత్సరాల వీరశైవాగమ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులను అభినందించేందుకుగాను మంగళవారం రోజు అభినందన సమావేశం నిర్వహించబడింది. 2018 -19 విద్యాసంవత్సరంలో ప్రవేశాన్ని పొందిన మొత్తం 25 మంది విద్యార్థులు దేవస్థానం పాఠశాలలో ప్రవేశ, వర, ప్రవర కోర్సులను పూర్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగానే ఆలయప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో ఈ అభినందన సమావేశం ఏర్పాటు చేయబడింది. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆగమవిద్య ఎంతో గొప్పదైన విద్య అని అన్నారు. ఆగమ విద్యను నియమనిష్టలతో అభ్యసించవలసి ఉంటుందన్నారు.దేవస్థానం పాఠశాలలో ఆరు సంవత్సరాల వీరశైవాగమ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులందరికీ శ్రీ భ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల కృపా కటాక్షాలతో మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు.ఇంకా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆగమ విద్యను మరింతగా సాధన చేస్తూ, మరింత మందికి ఆగమ విద్యను నేర్పి, తాము విద్యనభ్యసించిన దేవస్థానం పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులందరూ కూడా నిరంతర పఠనంతో సంస్కృతం, జ్యోతిషం, వాస్తు మొదలైన అంశాలపై మరింత అవగాహనను పెంచుకోవాలన్నారు .విద్యార్థులందరు అర్చక వృత్తిని స్వీకరించిన తరువాత ఆయా ఆలయాలలో త్రికరణశుద్ధిగా పూజాదికాలు నిర్వర్తించాలన్నారు. ముఖ్యంగా ఆయా ఆలయాలను సందర్శించే భక్తులకు సనాతన ధర్మం, ఆచార సంప్రదాయాలపై అవగాహన కల్పించాలన్నారు.ఇంకా వారు మాట్లాడుతూ దేవస్థానం ఆగమ పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే తాను స్వయంగా అన్నవరం దేవస్థానం, కాంచీపురంలోని కంచిమఠ పాఠశాలలను పరిశీలించడం జరిగిందన్నారు.తరువాత విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులందరికీ శ్రీస్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేయబడ్డాయి.కార్యక్రమములో స్వామివారి ఆలయ ఉపప్రధానార్చకులు మరియు ఆగమపాఠశాల ప్రిన్సిపల్ శ్రీ మఠం శివశంకరయ్యస్వామి, పర్యవేక్షకులు డి. నాగేశ్వరరావు, పాఠశాల ఆంగ్ల అధ్యాపకులు డి. లక్ష్మీనారాయణ, హెచ్. వీరయ్య స్వామిపాల్గొన్నారు.

# ఏం ఎల్ హెచ్ పీ ల ఆందోళన

## మూతపడిన విలేజ్ హెల్త్ క్లినిక్ లు

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఇన్సెంటివ్ ఇవ్వడం లేదని, వేత నాలు పెంచాలని, పని ఒత్తిడి ఎక్కువైం దని ఎంఎల్ హెచ్పీలు ఏప్రిల్ 17 వ తేదీ నుంచి చాగలమర్రి లో ఆందోళన చేపట్టారు. అప్పటి నుంచి ఆరోగ్య మందిర్లకు తాళం పడింది. ఒక్కో కేంద్రంలో నిత్యం 25-30 ఓపీ ఉంటుంది. గ్రామాల్లో దీర్ఘ కాలిక రోగాలతో బాధపడుతున్నవారు, వ్యాధినిరోధక టీకాలు, చిన్నపాటి జ్వరం బారినపడిన వారు సేవలు పొందుతు న్నారు. ఇక్కడ ప్రాథమిక చికిత్స చేసి అవసరమైతే సమీపంలోని సీహెచ్సీలకు రెఫర్ చేస్తుంటారు. శెట్టివీడు లో మూతపడిన ఆరోగ్య మందిర్ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఎక్కడాఎంఎల్ఎచ్పీల ధర్నా నేపథ్యంలో ప్రత్యామ్నా యంగా సచివాలయ ఏఎన్ఎంలు వారి స్థానంలో పని చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశించింది. హెల్త్ క్లినిక్లలో ఎంఎలౌహెచ్పీల స్థానంలో ఏఎన్ ఎంలు పనిచేయాలి అంటున్నారు తప్ప ఇంతవరకు ఒక్క ఉత్తర్వు ఇవ్వలేదు. దీంతో సచివాలయ ఏఎన్ ఎంలు విలేజ్ హెల్త్ క్లినిక్లతో సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు. దీన్ని జిల్లా అధికారులు పట్టించు కోవడం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసే వలు అందక పల్లె ప్రజలు అవస్థలు పడుతున్నారు.15 రోజులుగా సేవలు బంద్11 కేంద్రాలు .. 14 రకాల సేవలుపల్లె ప్రజలకు ప్రాథ మిక వైద్య సేవలు అందిం చడానికి గతంలో ఆరోగ్య ఉపకేంద్రాలు ఉండేవి. వాటి స్థానంలో కేంద్రం నాలుగేళ్ల కిందట ఆరోగ్య మందిర్ (విలేజ్ హెల్త్ క్లినిక్)లను తీసుకొచ్చింది. 3-4 వేల జనాభాకు ఒకటి చొప్పున ఉమ్మడి కర్నూలు జిల్లాలో 797 వరకు ఏర్పాటు చేశారు.ఒక్కో కేంద్రంలో బీఎస్సీ నర్సింగ్ చదివిన వారిని మల్టీలెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ (ఎంఎల్ హెచ్పీ)గా నియమించింది. వీరి సమక్షంలో ఒక్కో కేంద్రంలో 14 రకాల వైద్య సేవలు అందజేయాలి. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు వీరికి సహకారం అందిస్తుం టారు.

పల్లెల్లో వైద్య సేవలు ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరిం చే వరకు నిరసన కొనసాగిస్తామని చాగలమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పని చేసే పదకొండు మంది కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ లు తెలియజేయడం జరిగింది.

# రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రెడ్డి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు లోని వైయస్సార్ విగ్రహం వద్ద కీ.శే.పెద్దిరెడ్డి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి భర్త పెద్దిరెడ్డి నర్సారెడ్డి సహకారంతో చల్లని మంచి నీరు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, డిసిసి బ్యాంకు చైర్మన్ ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి ,లంకమల్ల క్షేత్ర చైర్మన్ బీరం చంద్రశేఖర్ రెడ్డి, బిజీవేముల వీరారెడ్డి కళాశాల ఏవో మన్యం సుధాకర్ రెడ్డి, రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి, ఉప కోశాధికారి కత్తెరపల్లి శ్రీనివాస్ రెడ్డి, మలుపు దినపత్రిక ఎండి మద్దల రఘురామిరెడ్డి విచ్చేసి వారి చేతులు మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహాన్ని తీర్చేందుకు చల్లని నీటిని పాత చారులకు, చిరు వ్యాపారస్తులకు, ప్రయాణికులకు సేవలు అందించడం సంతోషకరమన్నారు. బద్వేల్ పట్టణానికి చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతిరోజు అనేకమంది వస్తుంటారని నిరుపేదలు, పాదాచారులు ఒక లీటర్ నీటిని 5 రూపాయలతో కొని తాగలేని వారు ఎంతో మంది ఉన్నారని అలాంటి వారిని దృష్టిలో పెట్టుకొని ఉచిత చలివేంద్రాలను ప్రారంభించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ప్రజల దాహాన్ని తీర్చడమే కాకుండా వడదెబ్బ తగలకుండా మంచి నీరు ఎక్కువగా తీసుకోవాలని ఎండ ఉన్న ప్రాంతాలలో ఎక్కువసేపు ఉండకూడదని వారికి తెలియజేశారు రాబోయే రోజులలో మైదుకూరు రోడ్డు నెల్లూరు రోడ్ లో కూడా చలివేంద్రాన్ని ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి, మలుపు పత్రిక ఎండి రఘురాం రెడ్డి, ఉపాధ్యక్షులు గోనుగుంట వెంకటసుబ్బారెడ్డి , మాజీ సర్పంచ్ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, గాజులపల్లి వెంకట సుబ్బారెడ్డి, జమ్మన వేణుగోపాల్ రెడ్డి, కత్తెరపల్లి శ్రీనివాసులు రెడ్డి, అరవ శ్రీనివాసులురెడ్డి, మడకల రఘురాం రెడ్డి, అక్కి రమణారెడ్డి, బోవిల్ల రామకృష్ణారెడ్డి, రామ్మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి , రాజారెడ్డి, రామచంద్రారెడ్డి మరియు రెడ్డి సేవా సంఘం సభ్యులు తదుపరులు పాల్గొన్నారు

# పదవి విరమణ పొందుతున్న ఏ ఆర్ ఎస్సైని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ



**ఉదయం న్యూస్ వనపర్తి.**

రావుల గిరిధర్ ఐపీఎస్పదవీ విరమణ పొందిన పోలీసుఅధికారి సేవలకు అభినందన. సమాజాభివృద్ధిలో పాలు పంచుకుంటూ పోలీసుశాఖ ప్రతిష్ట పెంచాలని సూచన కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష. విశ్రాంత జీవితం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా గడపాలి ఎస్పీ. పదవి విరమణ అనంతరం విశ్రాంతి జీవితం ప్రశాంతంగా గడపాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ జిల్లా సాయుధ దళ కార్యాలయంలో కానిస్టేబుల్ నుండి ఏ,ఆర్ ఎస్సైగా. 35 సంవత్సరాల పాటు విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందుతున్న ఏ,ఆర్ ఎస్సై, ఎం, హేమాజీ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదవీ విరమణ సమయంలో ప్రతి ఉద్యోగికి సంతోషం, బాధ రెండూ ఉంటాయన్నారు. పదవీ విరమణ తర్వాత ఒక కొత్త జీవితం మొదలవుతుందని, ప్రతి ఒక్కరూ ఏదో ఒక వ్యాపకం పెట్టుకోవడం ద్వారా నచ్చిన రంగంలో ముందుకు సాగాలని సూచించారు.

పదవీ విరమణ తర్వాత ఖాళీగా ఉంటే నిరుత్సాహం ఏర్పడుతుందని అలా కాకుండా సంతోషంగాకుటుంబంతో గడపాలని చెప్పారు. పదవీ విరమణ తర్వాత వచ్చే మొత్తాలను ప్రయోగాలు చేయకుండా ప్రణాళికాయుతంగా వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అయితే అదే సమయంలో ఉద్యోగం

చేస్తూనే తమ కుటుంబాలను సంతోషంగా ఉండేలా చేసుకున్న పోలీసు అధికారులు ఉద్యోగ విరమణ తర్వాత మరింత చురుకుగా జీవన విధానాన్ని మలచుకోవాలన్నారు. ఏ రంగంలోనైనా కష్టపడి పని చేసినప్పుడే అందుకు తగిన గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాలకు చేరుకోగలమన్నారు. పోలీస్ ఉద్యోగం ద్వారా ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం గర్వకారణమన్నారు. న్యాయం కోసం ఎదురు చూసే బాధితులకు అండగా నిలిచే అవకాశం పోలీసు ఉద్యోగం ద్వారా లభిస్తుందని, పోలీస్ ఉద్యోగం ఎంతో ఉన్నతమైనదని చెప్పారు.పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన జీపీఫ్ , ఇన్స్యూరెన్స్, భద్రత సాంక్షన్ బిల్స్ అందజేశారు. రావాల్సిన బెనిఫిట్స్ ను త్వరగా అందేలా చూడాలని సెక్షన్ అధికారులను ఆదేశించారు.ఈ పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం ఏ ఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, రిజర్వేషన్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, వినోద్, జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెండు రోజుల్లో వరి ధాన్యం కొనుగోళ్ల సమస్యను పరిష్కరించాలి.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కలెక్టర్ ఆదర్శ్ సురభి తో ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలను రెండు రోజుల్లో పూర్తిగా పరిష్కరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వనపర్తి కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో దింపేందుకు ఇబ్బందులు ఉన్నాయంటూ రైతులు తమ దృష్టికి తీసుకువస్తున్నార ని లారీల సమస్యను, గోదాముల వద్ద నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం విక్రయంలో రైతులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్కు సూచించారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా Dccb అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా సివిల్ సప్లై అధికారులు, పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## రాష్ట్ర ప్రభుత్వంనిధులు విడుదల

మైనార్టీ సబ్సిడీ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వంనిధులు విడుదల చేయటం పట్ల ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ఎండీ. యూనుస్ ఒక పత్రికా ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గత ఆరు సంవత్సరాలుగా మైనార్టీలకు ఎటువంటి రుణాలు ఇవ్వలేదని మైనార్టీల మనోభావాలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫారుక్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. సబ్సిడీ రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం 152 కోట్ల 50 లక్షల రూపాయలు నిధులను విడుదల చేయటం హర్షనీయమని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ముస్లిం మైనారిటీలకు ఒక రూపాయి కూడా నిధులు విడుదల చేయలేదని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని మైనార్టీలకు ఇచ్చిన హామీ మేరకు అధికారము ల్లోకి వచ్చిన చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని ఆయన అన్నారు. 21 సంవత్సరాలు నుండి 55 సంవత్సరాల వరకు మైనార్టీలు ఈ రుణాలను పొందటానికి అర్హులని సుమారు 20వేల మంది లబ్ధిదారులుగా ప్రయోజనం పొందనున్నారని ఆయన అన్నారు. ఇప్పటివరకు నిరుద్యోగులుగా ఉన్న మైనార్టీ యువకులు రుణాలు పొందలేక ఇబ్బందులు పడ్డారని రుణాలు విడుదల చేయటం వల్ల కొంతమేరకు మైనార్టీ యువతకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని.ఎస్ ఎండీ. యూనుస్ అన్నారు. 50% సబ్సిడీ ఇవ్వటమే కాక లబ్ధిదారుని వాటా కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరించటం శుభపరిణామమని దీనివల్ల రుణాలకు దరఖాస్తు చేసుకునే మైనార్టీ యువతకు ఆర్థిక భారం తగ్గిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గతంలో సబ్సిడీ రుణాల విషయంలో లబ్ధిదారుని వాటా ఉండేది దానిని లబ్ధిదారుడు భరించవలసి వచ్చేది ఇప్పుడు ప్రభుత్వమే లబ్ధిదారుని వాటా కూడా భరిస్తుందని ఆయన అన్నారు. మైనార్టీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. లక్ష రూపాయల నుండి 8 లక్షల వరకు రుణాలు పెట్టుకోవచ్చని ఎస్. ఎండీ. యూనుస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సమస్యల పట్ల దృష్టి సారించడం మంచి పరిణామం అనిఆయన అన్నారు. మైనార్టీలు ఎదుర్కొంటున్న మిగతా సమస్యలను కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తున్న నమ్మకం కలిగిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబును మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఫారుక్ లను కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం హక్కుల పోరాట సమితి నాయకులు సయ్యద్ గులాబ్ బాషా రాష్ట్ర కో కన్వీనర్ సయ్యద్ ఇక్బాల్ నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ ఖాజా బాబా సెక్రెటరీ సయ్యద్ మాలి పాల్గొన్నారు

## కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి:

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ప్రభుత్వ విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ప్రారంభంసమ్మర్ క్యాంపులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కంప్యూటర్ రంగంలో ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
కలెక్టరేట్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ శిక్షణ తరగతులను కలెక్టర్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులు వేసవి సెలవుల్లో విభిన్న రంగాల్లో నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో ఈ శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. నాలుగు వారాలపాటు జరిగే శిక్షణలో 50 మంది విద్యార్థులకు బేసిక్స్ ఆఫ్ కంప్యూటర్, ఫోటోషాప్ స్కిల్ లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉదయం 25 మందికి సాయంత్రం 25 మంది విద్యార్థులకు థియరీతోపాటు ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని విజయవంతంగా శిక్షణ పూర్తి చేయాలని అన్నారు. నేటి రోజుల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ప్రతి ఉద్యోగానికి తప్పనిసరి అని, కంప్యూటర్ శిక్షణ భవిష్యత్తులో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడు తుందని తెలిపారు. ఫోటోషాప్ సృజనాత్మక నైపుణ్యమని, డిజైనింగ్ విజువల్ కమ్యూనికేషన్ రంగాలలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ ఒక పేజీ చేతి వ్రాత ప్రాక్టీస్ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, నెహ్రూ యువకుల కోఆర్డినేటర్, ప్రాంతీయ శిక్షణ కేంద్ర మేనేజర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, కేజీబీవీ కోఆర్డినేటర్ కృపారాణి, సంతోష్ పాల్గొన్నారు.



## దౌల్తాబాద్ మండలంలో భూ భారతి చట్టం గురించి అవగాహన కార్యక్రమానికి

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**

**జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు**

ముందుగా భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.
రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ. రైతులకి ఈ భూ భారతి చట్టం లో చక్కటి పరిష్కారం జరుగుతుంది.
ఈ చట్టం పైన గ్రామాల్లో రైతులకు పూర్తి అవగాహన కల్పించాలనీ తెలిపారు.
కొన్న భూమిని రిజిస్ట్రేషన్ చేసుకొని వారికి ఇప్పుడు కబ్జా లు ఉన్న భూములు వారి పేరు మీదకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి ఆస్కారం ఈ చట్టం లో ఉంది.
రెవెన్యూ వ్యవస్త కి బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పాలన 10 వేల పోస్టులు నియమిస్తుంది.
ఆఫీస్ కి వచ్చిన రైతులకి ఓపికతో సమాధానం చెప్పాలి. ప్రజలకు అందరూ అధికారులు అందుబాటులో ఉంటున్నారు. ఇంక చిత్త శుద్ధి తో పనిచేయాలి.భూ భారతి చట్టం చేసేటప్పుడు మా కమిషన్ సలహాలు సూచనలు అడిగితే ప్రభుత్వం ఇచ్చిన భూములలో ఎస్సీ ఎస్టీ ప్రజలు చాలా మంది కబ్జా లో ఉన్నారు కానీ వారి పేరు మీద పట్టా లేక రైతు భరోసా పడక చాలా మంది నష్టపోతున్నారు అని వారికి పట్టాలు అందించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఒక సంవత్సరం పాటు భూ సమస్యలు, రైతులు పట్టెదార్లు ఎదుర్కున్న విషయాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి 4 జనవరి 2025 గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి, 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తెచ్చింది. సాదా బైనమాకి సంబంధించి తెల్ల కాగితం మీద కొనుగోలు చేసిన 2014 అంటే రాష్ట్రం ఏర్పడే కంటే ముందు ఒకవేళ అప్పుడు తెల్ల కాగితం మీద కొనుగోలు చేసి ఉండి సన్న చిన్నకారు రైతులు అక్టోబర్ 12 2020 నుంచి నవంబర్ 10 2020 మధ్యలో ఆర్జీ పెట్టుకొని గత 12 సంవత్సరాలు కాస్తూ లో ఉన్నట్లయితే జిల్లా వ్యాప్తంగా సుమారు 44000అప్లికేషన్స్ మన దగ్గర ఉన్నాయని తప్పకుండా వాటి మీద కూడా అర్హులు అందరికీ కూడా ప్రాసెస్ చేసి వారందరికీ ఆ భూమి పైన హక్కులు కల్పియాలని కూడా ఈ భూభారతి చట్టం ఉంది.
ఎస్సీ ఎస్టీ అసైన్డ్ భూమిపై హక్కులు కల్గిన వారు, మోకా మీద లేకుండా కొంత మంది అమ్ముకున్న వారి 1977 యాక్ట్ ప్రకారం అసైన్డ్ అమ్మడానికి వీలులేదు అని రెగ్యులరైజేషన్ చేసే ఆప్షన్ ఉంది. అనర్హులకు చేతికి వెళితే వారి నుండి ప్రభుత్వం భూమిని తీసుకుని అర్హులైన వారికి అందివ్వడం జరుగుతుంది.
ప్రభుత్వ భూములు, ఎండోమెంట్, ఇతరత్రా భూములు ఎవరైనా కబ్జా చేసి ఉంటే వారికి నోటీస్ ఫీల్డ్ వెరిఫై చేసి నిజనిర్ధరణ జరిపి నిర్ణిత కాల వ్యవధిలో ప్రభుత్వం తీసుకుంటుంది.

## అన్నలను మెప్పించిన కేసీఆర్ సంక్షేమం..!!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఆదివాసీ గ్రామాలకూ అభివృద్ధి ఫలాలుపదేండ్లు ప్రశాంతంగా తెలంగాణ రాష్ట్రంకేసీఆర్ ప్రభుత్వ విధానాల నేపథ్యంలో వందలాది మంది నక్సలైట్ల లొంగుబాటురైతుబంధు, బీమాతో పెరిగిన ధీమా.గిరిజన, ఆదివాసీల రిజర్వేషన్ల పెంపుఅటవీ, భూముల పరిరక్షణకు కంకణంఆపరేషన్ కగార్‌ను ఆపాలన్న కేసీఆర్ డిమాండ్‌కు అన్నివర్గాల నుంచి మద్దతుఅడవి గుండెల్లో అభివృద్ధి గానం వినిపించింది. అరణ్య గర్భాన ప్రగతి ఫలాలు పరిఢవిల్లాయి. కొండల్లో, కోనల్లో, గిరిజన తండాల్లో, అణగారినవాడల్లో అన్నల అభివృద్ధి ఎజెండా రెపరెపలాడింది. ఉమ్మడి పాలనలో అన్యాయాలు, అక్రమాలను చూసి వానవాసానికి పూనుకున్న అన్నలు సైతం.. బీఆర్ఎస్ హయాంలో ప్రతి పల్లెలో వికసించిన ప్రగతి ఫలాలు చూసి జన జీవన స్రవంతిలోకి అడుగుపెట్టారు. నాడు ఉమ్మడి పాలనలో అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గూడెలు, గిరిజన తండాలు, అటవీప్రాంత గ్రామాలు స్వరాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ అమలు చేసిన అన్నల అజెండాకు సలామ్ కొట్టాయి. ఉమ్మడి పాలనలో అభివృద్ధి కోసం ఆయుధాలెత్తిన వారు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి అరణ్యవాసాన్ని వీడారు. నాడు జరిగిన అభవృద్ధిపై నిరుపేదలకు ఆహారం, ఇల్లు లేని వారికి ఇల్లు, బలహీనులకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించే న్యాయమైన డిమాండ్ల సాధనకు నక్సలైట్లు పోరాడుతున్నందున, స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ నక్సలైట్ల ఎజెండానే అమలు చేస్తాం.తెలంగాణభవన్ వేదికగా మలిదశ ఉద్యమ సారథిగా 15 ఏండ్ల క్రితం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలివి.నేను మీకొక విషయం స్పష్టం చేయాలె, తెలంగాణలో నక్సలిజం పెరిగింది. తెలంగాణ ప్రజలంటే తుపాకులు చేతిలో పట్టుకొనే పుడుతారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే తెలంగాణలో నక్సలిజం పెరిగిపోతది. పరిశ్రమలు రావు, పెట్టుబడులు ఉండవు మళ్లీ తెలంగాణలో కరువు తాండవిస్తది అని వితండవాదం చేస్తున్నారు. మనం స్వరాష్ట్రం సాధించుకుంటే చిన్నరాష్ట్రం అయితది. మనమే నక్సలైట్ల ఎజెండాను అమలు చేస్తే, ఇక నక్సలిజం ఎక్కడుంటది? తెలంగాణ సాధిస్తే నేను చేసే పని అదే.దుబ్బాకలో ట్రాన్స్‌పోర్టు ఆపరేటర్ ప్రభాకర్‌రెడ్డి నాడు బీఆర్ఎస్‌లో చేరిక సందర్భంగా కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు
హైదరాబాద్, ఎన్‌కౌంటర్లు, రక్తపాతాల ద్వారా నక్సల్ సమస్య పరిష్కారం కాదని, మారుమూల ఆదివాసీ గ్రామాలకు సైతం సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందించడం ద్వారా, మానవీయ కోణంలో ప్రభుత్వ సేవలను అందించడం ద్వారానే మౌలిక మార్పు సాధ్యమని కేసీఆర్ తన పాలనాకాలంలో రుజువు చేశారు. మలి దశ ఉద్యమం సాగుతున్న రోజుల్లో స్వరాష్ట్రం సిద్ధిస్తే అన్నల అజెండాను అమలు చేస్తామని చెప్తూ వచ్చిన కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి సాధించుకున్న స్వరాష్ట్రంలో బృహత్తరమైన అభివృద్ధి పనులు చేపడుతూ మాట నిలుపుకున్నారు. ఇప్పుడు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాగిస్తున్న మారణకాండను ప్రతిపక్షనేతగా నిరసించారు. కేసీఆర్ చేసిన ప్రకటనకు సబ్బండ వర్గాల నుంచి మద్దతు లభిస్తున్నది. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేసీఆర్ ప్రభుత్వ పాలన ఉండటంతో రాష్ట్రంలోని ప్రజలందరి జీవన ప్రమాణాలు పెరిగాయి. 75 ఏండ్ల స్వతంత్ర భారతంలోని తెలంగాణలో అభివృద్ధికి నోచుకోని ఆదివాసీ గూడేలు, గిరిజన తండాలు, అటవీప్రాంత గ్రామాలు స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇతర గ్రామాలతో అభివృద్ధిలో పోటీ పడుతున్నాయి. నాడు కేసీఆర్ ప్రభుత్వమే తెలంగాణకు హరితహారం పేరుతో అటవీ, భూముల సంరక్షణకు పూనుకున్నది. వెరసి నక్సలిజం వైపు మొగ్గుచూపే వారి సంఖ్య తగ్గిపోయింది.



## కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయండి:

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ మంజూరు చేయండి
ఖేలో ఇండియా కింద శాతవాహన వర్సిటీలో మల్టీపర్పస్ హాల్ మంజూరు చేయండి.
కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్
సానుకూలంగా స్పందించిన మన్సూక్ మాండవీయ
ప్రధానమంత్రి ఆమోదం అనంతరం ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ.
సింథటిక్ ట్రాక్, మల్టీపర్పస్ హాలు ఏర్పాటుపైనా తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడి
న్యూఢిల్లీ కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ మన్సూక్ మాండవీయకు మరోమారు విజప్తి చేశారు. దీంతో.పాటు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అట్లాగే శాతవాహన వర్సిటీలో, ఖేలో ఇండియా' కింద మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని విజప్తి చేశారు. న్యూఢిల్లీలో మన్సూక్ మాండవీయను కలిసిన బండి సంజయ్ పై మూడు అంశాలకు సంబంధించి చర్చించారు.
కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై గతంలోనే కేంద్ర కార్మిక మంత్రిని బండి సంజయ్ కలిసిన విషయం తెలిసిందే. ఈరోజు మరోసారి ఈ అంశంపై చర్చించారు. కరీంనగర్ లో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. కరీంనగర్ జిల్లా కేంద్రం మెడికల్ హబ్ గా మారిందన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల నుండి అత్యధిక మంది ప్రజలు వైద్యం కోసం కరీంనగర్ కు విచ్చేస్తున్నారని తెలిపారు. ఉత్తర తెలంగాణలో బీడీ కార్మికులు, నేత కార్మికులుసహా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంఖ్య అధికంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేయడంవల్ల తమ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందన్నారు. ప్రస్తుతం ఈ సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది కార్మికులు వైద్య చికిత్సకు నోచుకోకుండా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.అనంతరం అంబేద్కర్ స్టేడియంలో రూ.10 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం అంబేద్కర్ స్టేడియంకు వేలాది మంది వస్తుంటారని, వారి సౌకర్యార్థం సింథటిక్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని విజప్తి చేశారు. ఖేలో ఇండియా పథకం కింద కరీంనగర్ లోని శాతవాహన వర్సిటీలో రూ.16 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ హాల్ ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారని చెప్పారు. దీనిపై స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఎస్ఏఐ, అధికారులు ఇటీవల శాతవాహన వర్సిటీని సందర్శించి మల్టీపర్పస్ హాలు ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై నివేదికను రూపొందించి కేంద్రానికి పంపిన విషయాన్ని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. బండి సంజయ్ విజప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ కరీంనగర్ లో ఈఎస్ఐ ఏర్పాటు ప్రతిపాదనలను ప్రధానమంత్రి కార్యాలయానికి పంపామని, ఆమోదం లభించిన వెంటనే ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, శాతవాహన వర్సిటీలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు అంశాలను త్వరితగతిన పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి మన్సూక్ మాండవీయ ఆదేశించారు.

# తెలంగాణ నూతన సీఎస్ నేపథ్యమిదే.!

**తెలంగాణ సీఎస్‌గా గుత్తివాసి రామకృష్ణారావు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తాత చంద్రమౌళీశ్వర రావు స్వాతంత్ర్య సమరయోధుడు
తండ్రి రైల్వే ఉద్యోగి హైదరాబాద్‌లో స్థిరపడిన కుటుంబం.
తెలంగాణ సీఎస్‌గా కొడిగెనహల్లి పూర్వ విద్యార్థి
గుత్తి, ఏప్రిల్ 28 ఆంధ్రజ్యోతి, గుత్తి కోట వీధిలో ఒకప్పుడు ఓనమాలు దిద్దిన కె. రామకృష్ణారావు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీగా నియమితులయ్యారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం. గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో వీరి కుటుంబం ఉండేది. రామకృష్ణారావు తాత తండ్రికి తండ్రి, కూట్లిగి చంద్రమౌళీశ్వర రావు స్వాతంత్ర్యోద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. తల్లిదండ్రులు గురునాథరావు, భాగ్యలక్ష్మి దంపతులు. గురునాథరావు రైల్వే ఉద్యోగి కావడంతో బదిలీలపై వేర్వేరు ప్రాంతాలకు వెళ్లారు. చివరకు హైదరాబాదులో స్థిరపడ్డారు.

**గుత్తి నుంచే ప్రస్థానం:**

రామకృష్ణారావు గుత్తి కోట వీధిలోని పట్టు కేశవపిళ్లై ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదివారు. శ్రీసత్యసాయి జిల్లా ఉమ్మడి అనంతపురం జిల్లా, పరిగి మండలంలోని కొడిగెనహల్లి ఏపీఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివారు. నాగార్జున సాగర్‌లో ఇంటర్, కాన్పూర్ ఐఐటీలో బీటెక్, ఢిల్లీ ఐఐటీలో ఎంటెక్, డ్యూక్ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేశారు. 1991లో ఐఏఎస్ సాధించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని నల్గొండ, మహబూబ్‌నగర్, నిజామబాద్ జిల్లాల సబ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు, అదిలాబాద్ జిల్లాల కలెక్టర్‌గా, విద్యాశాఖ కమిషనర్‌గా, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. తెలంగాణ ఏర్పడిన తరువాత ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహించారు.

**జ్ఞాపకాలే మిగిలాయి:**

గుత్తి కోట వీధిలో రామకృష్ణారావు కుటుంబానికి సొంత ఇల్లు ఉండేది. ఇదే మండలంలోని కొత్తపేట గ్రామ పరిధిలో భూములు ఉండేవి. ఇంటిని అమ్మేశారు. భూములను కూడా విక్రయించారని తెలిసింది. ప్రస్తుతం ఇక్కడ వారికి బంధువులు ఎవరూ లేరు. ప్రాథమిక పాఠశాలలో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితులు నాగరాజు, సిఖందర్ తదితరులు ఉన్నారు. 2014లో కుటుంబ సమేతంగా రామకృష్ణారావు గుత్తికి వచ్చారు. తాను చదువుకున్న పాఠశాలకు వెళ్లి ఆనందంగా గడిపారు. స్నేహితులను కలిశారు. ఆ తరువాత గుత్తికి మరోమారు రాలేదని ఆయన స్నేహితులు తెలిపారు.

**గర్వంగా ఉంది:**నా చిన్ననాటి స్నేహితుడు తెలంగాణ సీఎస్ కావడం గర్వంగా ఉంది. మేము ఐదో తరగతి వరకూ కలిసి చదువుకున్నాం. చిన్నప్పుడే విడిపోయినా స్నేహాన్ని కొనసాగిస్తున్నాం.
నాగరాజు, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం జిల్లా సహకార శాఖ అధికారి
ఆనందంగా ఉంది:నా చిన్ననాటి స్నేహితుడు తెలంగాణ రాష్ట్రానికి సీఎస్ కావడం ఆనందంగా ఉంది. ఆయన కుటుంబ సమేతంగా గుత్తికి వచ్చినప్పుడు మా ఇంటికి వచ్చారు. మేము చదువుకున్న పాఠశాలకు వెళ్లి ఆనందంగా గడిపాము. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నాము.

## న్యాయం కోసం పోరాడిన మహనీయుడు విశ్వగురువు మహాత్మా బసవేశ్వరుడని

### మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



పొన్నాల వద్ద జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వగురువు బసవేశ్వర 892 వ జయంతి వేడుకలలో డిఆర్ఓ, వీరశైవ, లింగాయత్ సంఘాలతో కలిసి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటగా బసవేశ్వరుని చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన గావించి అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పించారు. తదనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆయన కాలంలోనే కుల, మత, వర్గ, వర్ణ వివక్షత లేకుండా సమ సమాజం కోరకు సమన్యాయం కోసం పోరాడిన మహనీయుడు బసవేశ్వరుడని కొనియాడారు. బసవేశ్వర జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం అధికారికంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, వీరశైవ లింగాయత్ సమాజాన్ని స్థాపించిన మహత్మ బసవేశ్వరుని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడలలో నడవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో డిబిసిడిఓ నాగరాజమ్మ, లింగాయత్ సంఘాల జిల్లా అధ్యక్షులు, పట్టణ గౌరవాధ్యక్షులు, పట్టణాద్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## హార్ట్ ఎటాక్ తో మృతి చెందిన హెూం గార్డ్ మహేందర్ కుటుంబానికి జిల్లా పోలీసు సిబ్బంది చేయూత

**మెదక్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ లో మహేందర్ విధులు నిర్వహిస్తున్న సమయంలో హార్ట్ ఎటాక్ గురి అయి మూడు రోజులు హాస్పిటల్లో చికిత్స పొందుతు మరణించాడు. వారి కుంటుంబనికి ఆర్థిక సహాయంగా జిల్లా పోలీస్ సిబ్బంది 3 లక్షల రూపాయలను జమ చేసి వారి కుటుంబానికి జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అందచేయడం జరిగింది.
ఈ కార్యక్రమం లో మెదక్ రూరల్ సీఐ. రాజశేఖర్ రెడ్డి మరియు రిసర్వ్ ఇన్స్పెక్టర్ శైలందర్ మరియు ఆర్ ఎస్ఐ నరేష్ మరియు హెూమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.




## వైఎస్ షర్మిలపై పోలీసులకు ఫిర్యాదు..

**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై పోలీసులకు ఫిర్యాదు అందింది. ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మోదీ అభిమాని ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. షర్మిలపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలంటూ పూల ప్రేమ్ కుమార్ అనే నరేంద్ర మోదీ అభిమాని.. పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పహల్గాం ఉగ్రదాడి ఘటనపై వైఎస్ షర్మిల ఇటీవల స్పందించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రధాని మోదీని, దేశ నిఘా వ్యవస్థలను ఉద్దేశించి ఆమె అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రేమ్ కుమార్ ఫిర్యాదు చేశారు.

ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలపై పోలీసులకు ఫిర్యాదు అందింది. వైఎస్ షర్మిల మీద చిత్తూరు జిల్లా పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మోదీ అభిమాని పూల ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి.. వైయస్ షర్మిలపై పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైఎస్ షర్మిలపై చర్యలు తీసుకోవాలని పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. భారతదేశం నిఘా వ్యవస్థలపైనా, దేశ ప్రధాని మోదీని ఉద్దేశించి వైఎస్ షర్మిల అనుచిత వ్యాఖ్యలు చేశారని.. భారత రాజ్యాంగాన్ని అనుసరించి ఆమెపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పుంగనూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

మరోవైపు పహల్గాం ఉగ్రదాడి ఘటనపై ఇటీవల వైఎస్ షర్మిల స్పందించారు. దేశ నిఘా వ్యవస్థలను మోదీ వ్యవస్థలుగా మార్చారని.. ఇంటెలిజెన్స్ వ్యవస్థ మొత్తం మోదీ కోసం పనిచేస్తోందన్నారు. మోదీకి వ్యతిరేకంగా మాట్లాడేవారి గొంతు నొక్కేందుకు నిఘా వ్యవస్థ పనిచేస్తోందంటూ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, హోం శాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామాలు చేయాలని షర్మిల డిమాండ్ చేశారు. ఏటా రెండు కోట్ల మంది కశ్మీర్ చూడ్డానికి వెళ్తుంటారని. ఇలాంటి ప్రాంతంలో సెక్యూరిటీ లోపం ఎందుకు వచ్చిందని షర్మిల ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్ కారణంగానే పహల్గాం ఉగ్రదాడి జరిగిందంటూ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు.

ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వైఎస్ షర్మిలపై పుంగనూరు పోలీసులకు ప్రధాని మోదీ అభిమాని పూల ప్రేమ్ కుమార్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారు. పహల్గాం ఉగ్రదాడి ఘటనలో 26 మంది పర్యాటకులు చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు పాకిస్థాన్ కారణమంటూ కేంద్రం సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేసింది. అలాగే మన దేశంలో ఉన్న పాకిస్థానీయులు వెంటనే దేశం విడిచిపెట్టి వెళ్లాలంటూ ఆదేశాలు జారీ చేసింది. ఏప్రిల్ నెలాఖరులోపు దేశాన్ని విడిచి వెళ్లాలని స్పష్టం చేసింది. అటు పాకిస్థాన్ కూడా సిమ్లా ఒప్పందం వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ ఘటనతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

## తిరుపతిలో భవన నిర్మాణ పనుల్లో విషాదం..

**తిరుపతి:** తిరుపతిలో విషాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న భవనం నుండి పడి ముగ్గురు కార్మికులు దుర్మరణం చెందారు. ఇదిలా ఉండగా, చిత్తూరు-తిరుపతి జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. వరుస రోడ్డు ప్రమాదాలు చిత్తూరు జిల్లాలో విషాదాన్ని నింపాయి. ఈ ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అసలేం జరిగిందనేది ఇంకా తెలియాల్సి ఉంది.

తిరుపతి మంగళం సమీపంలో కరకంబాడి రోడ్డులోని తుడా క్వార్టర్స్ స్ప్రింగ్ డెల్ సమీపంలో హెచ్ఐజీ భవన నిర్మాణం జరుగుతోంది. అక్కడ పనుల కోసం వచ్చిన ముగ్గురు కార్మికులు ఆ భవనంపై నుంచి కిందపడి అక్కడికక్కడే చనిపోయారు. మృతులను బోటతొట్టి శ్రీనివాసులు, వసంత్, కె.శ్రీనివాసులుగా గుర్తించారు. భవన నిర్మాణ పనుల కోసం ఆ భవనం చుట్టూ కర్రల్ని ఏర్పాటు చేస్తున్నారు.. ఈ క్రమంలోనే ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భవనం యజమానిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది.

చిత్తూరు- తిరుపతి నేషనల్ హైవేలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ కారు కంటైనర్‌ను ఢీ కొట్టింది.. ఈ ఘటనలో అందులో ఉన్న ఏడుగురిలో ఐదుగురు అక్కడికక్కడే చనిపోగా.. మిగిలిన ఇద్దర్ని ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో దాదాపు 110- 120 కి.మీ. వేగంతో కారు ప్రయాణిస్తోందని చెబుతున్నారు. గాదంకి టోల్‌ప్లాజాకు మధ్యాహ్నం 1.17 గంటలకు చేరుకోగా ఆ తర్వాత ఎనిమిది- తొమ్మిది నిమిషాలకే తోటపల్లి దగ్గర ఘటన జరిగింది. అతివేగం, ముందున్న వాహనాన్ని త్వరగా క్రాస్ వెళ్లాలనే తొందరలో ప్రమాదం జరిగింది అంటున్నారు.

చిత్తూరు నగరం మురకంబట్టులో ముందు వెళ్తున్న లారీని బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఒకరు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ ఆస్పత్రిలో చనిపోయాడు. మరో ప్రమాదంలో చిత్తూరు రూరల్ మండలం అనుప్పల్లి గ్రామానికి చెందిన ధనంజయులు పని కోసం ఇంటి నుంచి బైక్‌పై వెళుతుండగా.. అనుప్పల్లి వద్ద చిత్తూరు-తచ్చూరు ఎక్స్‌ప్రెస్ వేపై వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో ధనంజయులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# పోలీసుల ముందు సీఐ చేతిలో కానిస్టేబుల్‌కు అవమానం..



**ఆంధ్రప్రదేశ్:** సివిల్స్ కొట్టాలంటే పేరున్న సంస్థల్లో ట్రైనింగ్ అవసరం లేదు.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివామనే బెంగ అసలే అవసరం లేదు.. కావాల్సిందల్లా గుండెల్లో సంకల్పం, చేతల్లో చూపడమే.. కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే ఎంత పెద్ద కల అయినా నెరవేరాల్సిందే, మన ఒళ్లో

### కట్ చేస్తే ఇప్పుడు ఐపీఎస్..

వాలాల్సిందే అని నిరూపించారు.. ఉదయ్‌కృష్ణారెడ్డి.. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలానికి చెందిన ఉదయ్ కృష్ణా రెడ్డి సక్సెస్ స్టోరీ ఇప్పుడు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. సీఎం చంద్రబాబుతో ప్రశంసలు అందుకునేలా చేసింది.

ఊహ తెలియకముందే తల్లి ప్రేమకు దూరమయ్యాడు. 18 ఏళ్లు వచ్చేసరికి బాధ్యతలు చూసే తండ్రి దూరమయ్యాడు. అమ్మా నాన్నను కోల్పోయిన తనకు, తన తమ్ముడికి నాన్నమ్మే దిక్కయ్యింది. కూరగాయలు అమ్ముతూ ఇద్దరిని పోషిస్తూ, ఇల్లు చూసుకుంటూ వచ్చింది. మంచీచెడ్డలు చూసే పెద్దోళ్లు దూరం.. అప్పుడప్పుడే యవ్వనంలోకి అడుగుపెట్టిన ప్రాయం.. ఇలాంటి పరిస్థితుల్లో బాధ్యతలు చూసే బంధాలు లేకపోతే పక్కదారి పట్టడానికి ఎక్కువ అవకాశం.. కానీ ఆ యువకుడు నాన్నమ్మ కష్టాన్ని గుర్తుచేసుకుంటూ గవర్నమెంట్ స్కూల్‌లోనే చదువు సాగించాడు.. అలా కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఇంకేం కానిస్టేబుల్ కొలువు, గవర్నమెంట్ ఉద్యోగం.. తనకూ, తన కుటుంబానికి ఓ ఆధారం దొరికింది. ఇకపై నాన్నమ్మ కష్టపడాల్సిన అవసరం లేదు.. తమ్ముడి బాగోగుల గురించి బెంగలేదు అనుకున్నాడు.. కానీ మనమొకటి తలిస్తే, దైవమొకటి తలస్తుంది కదా.. ఆ యువకుడి జీవితంలోనూ అలాంటి ఘటనే చోటుచేసుకుంది. ఎంతో సంతోషంగా 2013లో కానిస్టేబుల్ ఉద్యోగం ప్రారంభించాడు. కానీ పక్కోడు ఎదుగుతుంటే ఓర్చుకోలేని లోకమిది. అలా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రోజుల్లో ఓ సీఐ.. అతని పాలిట విలన్‌గా మారాడు. వ్యక్తిగతంగా టార్గెట్ చేసి అవమానించడం మొదలుపెట్టాడు. చిన్నప్పటి నుంచి పడ్డ కష్టాలను గుర్తుచేసుకుని సీఐ వేధింపులను భరిస్తూ వచ్చాడు తను. కానీ ఓ రోజు అనుకోని ఘటన జరిగింది. 60 మంది పోలీసుల ముందు సీఐ చేతిలో అవమానం.. దీంతో భరించలేకపోయాడు. ఆత్మగౌరవం దెబ్బతింది.. ఆకలితో అయినా ఉండగలం కానీ, ఆత్మగౌరవం లేకుండా ఉండలేమని భావించాడు. 2018లో కానిస్టేబుల్ ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అయితే ఆ రోజే తన జీవితాన్ని మలుపు తిప్పుతుందని.. ఆవేశంలో తీసుకున్న ఆ నిర్ణయమే తన రాతను మారుస్తుందని ఊహించలేకపోయాడు.

అవమానం తాలూకూ పెంచిన కసితో సివిల్స్‌కు ప్రిపేర్ అవ్వడం మొదలెట్టాడు. ఒకటోసారి.. తొలి ప్రయత్నంలోనే ఇంటర్వ్యూ వరకు వెళ్లినా తప్పింది.. పర్లేదులే అనుకున్నాడు, రెండోసారి ప్రిలిమ్స్‌లోనే తప్పింది.. భయం మొదలైంది.. ఉన్న ఉద్యోగాన్ని వదిలేశా, కష్టపడి చదివితే ఫలితాలు తారుమారు అవుతున్నాయనే బెంగ మొదలైంది. మూడోసారి అంతే.. ప్చ్ నిరాశే ఎదురైంది.. తనలో భయం మరింత పెరిగింది. కానీ కొన్నిరోజులే.. ఈసారి బలంగా కొట్టాలని నిర్ణయించుకున్నాడు. కసిగా చదివాడు. నాలుగో ప్రయత్నంలో.. సివిల్స్‌లో సక్సెస్ అయ్యాడు. 780 ర్యాంకు సాధించి ఇండియన్ రైల్వేస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్‌లో జాయిన్ అయ్యాడు. ఇప్పుడు ఐదోసారి ఏకంగా ఐపీఎస్?కు సెలెక్టయ్యాడు. ప్రకాశం జిల్లాకు చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి సక్సెస్ స్టోరీ ఇది. సివిల్స్ సాధించాలంటే పెద్ద పాఠశాలల్లో చదవాలని.. పేరున్న సంస్థలలో శిక్షణ పొందాలని అపోహలకు చెక్ పెడుతూ.. ఆత్మవిశ్వాసం, కఠోర శ్రమ, లక్ష్యంపై ధ్యాస ఉంటే మారుమూల సర్కారీ బడుల్లో చదివి కూడా సివిల్స్ కొట్టొచ్చని నిరూపించాడు.. సింగరాయకొండ మండలం ఓలపాలెంకు చెందిన ఉదయ్‌కృష్ణారెడ్డి. ఇటీవల వెల్లడైన సివిల్స్ పరీక్షా ఫలితాల్లో ఆలిండియా లెవల్లో 350 ర్యాంక్ సాధించి ఐపీఎస్‌కు ఎంపికయ్యాడు. ఎంచుకున్న కెరీర్ మీద అభిరుచి, లక్ష్యంపై శ్రద్ధ ఉంటే.. ఏ కలా పెద్దది కాదని నిరూపించాడు.

## మధు కుటుంబానికి పవన్ కళ్యాణ్ రూ.50 లక్షలు సాయం

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి జనసేన పార్టీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. మంగళగిరిలో సంతాప సభ నిర్వహించి అమరవీరులకు నివాళులర్పించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నెల్లూరుకు చెందిన మధుసూదన్‌రావు కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. ఉగ్రవాదంపై ఐక్యంగా పోరాడాలని, దేశ సమగ్రతను కాపాడాలని పిలుపునిచ్చారు. పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడేవారిని ఆయన తీవ్రంగా ఖండించారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో అమరవీరులకు జనసేన పార్టీ సంతాపాన్ని తెలియజేసింది. గుంటూరు జిల్లా మంగళగిరిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పహల్గాం మృతులకు సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాల పాటు నేతలు మౌనం పాటించారు.. ఉగ్రదాడి మృతులకు డిప్యూటీ సీఎం నివాళులు అర్పించారు. పహల్గాంలో అమాయకుల్ని ఉగ్రవాదులు అత్యంత దారుణంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన నెల్లూరు జిల్లాకు చెందిన మధుసూదన్‌రావు కుటుంబానికి జనసేన పార్టీ తరఫున రూ.50 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. మధుసూదన్‌రావు కుటుంబానికి జనసేన పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నెల్లూరు జిల్లాకు చెందిన మధుసూదన్‌రావు ఎవరికీ హాని చేయలేదన్నారు పవన్ కళ్యాణ్. కేవలం తన కుటుంబాన్ని తీసుకుని కాశ్మీర్‌కు వెళ్లారని.. అక్కడ ఆయనను చంపేశారని పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కాశ్మీర్ భారత్‌ది కాబట్టే అక్కడికి వెళ్లామని మధు భార్య చెప్పిన మాటల్ని గుర్తు చేశారు. ఉగ్రవాదం, హింసపై అందరూ ఒకే విధంగా స్పందించాలన్నారు పవన్ కళ్యాణ్. కాశ్మీర్ భారత్‌లో భాగమని.. ఓట్ల కోసం, సీట్ల కోసం ఇలాంటి విషయాలపై మాట్లాడకూడదన్నారు. దేశమంతా ఏకం కావాల్సిన సమయం వచ్చిందని.. పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడేవారు ఆ దేశానికి వెళ్లిపోవాలన్నారు. యుద్ధ పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని.. మత కలహాలు సృష్టించే వారి విషయంలోఅప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత ప్రాతిపదికన 26 మందిని చంపినా పాకిస్థాన్‌కు అనుకూలంగా మాట్లాడటం సరికాదన్నారు. పహల్గాంలో పర్యాటకుల్లా వచ్చి అమాయ కులను వేటాడారని.. ఐడీ కార్డులు అడిగి హిందువులా, ముస్లింలా అని చూసి చంపడం దారుణమన్నారు పవన్ కళ్యాణ్. మతం అడిగి చంపారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నా కొందరు



నమ్మడం లేదని విమర్శించారు. అతి మంచితనం కూడా మంచిది కాదని.. కాల్చుకుంటూ పోతుంటే చూస్తూ ఊరుకోవాలా అన్నారు. గతంలో పాకిస్థాన్‌ను మూడుసార్లు ఓడించామని.. నిరాయుధులపై యుద్ధం చేయడం తప్పు.. కాశ్మీర్‌కు ఎంతో నమ్మకంతో పర్యాటకులు వెళ్లారన్నారు. ఉగ్రవాదులపై దయ చూపకూడదని, ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలన్నారు. జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లోనే ఉందని.. కానీ తమది జాతీయ విధానమన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కోవడం ధైర్యంతో కూడుకున్న పని అన్నారు. హిందువులకు ఈ దేశం ఒక్కటే అని, ఇక్కడ కూడా హిందువులనే టార్గెట్ చేస్తే ఎక్కడికి పోవాలన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

## ఆ ఉద్యోగులందరికి పండగే..

## ఎన్నాళ్లకెన్నాళ్లకు...

**ఆంధ్రప్రదేశ్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామక విధానం, సమస్యలు, లోపాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తుంది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో ఆప్కాస్ ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపును ప్రభుత్వం తిరస్కరించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామక విధానం, వారి సంక్షేమానికి మరింత మెరుగైన విధానాల్ని రూపొందించే పనిలో ఉంది. ప్రభుత్వం దీని కోసం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పురపాలకశాఖ మంత్రి పి నారాయణ, విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో కేబినెట్ సబ్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీకి సర్వీసెస్ అండ్ హెచ్ఆర్ఎం (సాధారణ పరిపాలనశాఖ ముఖ్య కార్యదర్శి) కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. అంతేకాదు ఆర్థికశాఖ కార్యదర్శి ప్రత్యేక ఆహ్వానితునిగా ఉంటారు. రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రస్తుతం ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఎంత మంది పనిచేస్తున్నారు.. వారి నియామకానికి అనుసరించిన విధానమేంటి, ప్రస్తుత వ్యవస్థలోని లోపాలు, సమస్యల్ని ఈ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి కొన్ని సిఫార్సుల్ని చేయనుంది. అనంతరం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకంతో పాటుగా వారి సమస్యలు, ఆ వ్యవస్థలో లోపాలను సరిదిద్దే దిశగా అడుగులు వేయనున్నారు. త్వరలోనే ఈ కమిటీ నివేదికను ప్రభుత్వానికి అందజేయనుంది. తమ సమస్యల్ని ప్రభుత్వం త్వరగా పరిష్కరించాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కోరుతున్నారు. తమ సమస్యలు ఎప్పటి నుంచో పెండింగ్ ఉన్నాయని.. ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. తమ సమస్యల్ని కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతున్నారు. గత నెలలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో పనిచేసే ఆప్కాస్ ఉద్యోగులు, సిబ్బంది, ఎన్ఆర్ఎంలకు ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచడం కుదరదని తేల్చి చెప్పింది. జీవో నంబరు 15 వీరికి వర్తించదని అధికారులు తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీఎండీసీ (ఖనిజాభివృద్ధి సంస్థ)లో ఉద్యోగుల్ని తొలగించిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో పొరుగుసేవలు, కాంట్రాక్ట్ విధానంలో సిఫార్సులతో చేరిన వారిని తొలగించారు. ఈ ఉద్యోగ నియామకాల్లో అవకతవకలు జరిగాయనే కారణంగా, అదనంగా సిబ్బంది ఉండటంతో వీరిని తొలగించారు.

అంతేకాదు గతేడాది పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు పెండింగ్ జీతాలను చెల్లించారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనలతో పెండింగ్ జీతాలు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పీఆర్ ఇంజనీరింగ్ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది,ఈఎన్‌సీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించిన సంగతి తెలిసిందే. వీరికి పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలను పునరుద్ధరించారు అధికారులు. తాజాగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ఫోకస్ పెట్టారు.

## ప్రజల కోసం రూ.4 కోట్లు విరాళం

గుంటూరుకు చెందిన ఎన్నారై దంపతులు డాక్టర్ సూదనగుంట రాఘవేంద్రప్రసాద్, కల్యాణి ప్రసాద్ సామాజిక భవనాల నిర్మాణానికి రూ.4 కోట్ల విరాళం అందజేసి పెద్ద మనసు చాటుకున్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వారిని సన్మానించారు. గతంలో క్యాన్సర్ ఆసుపత్రికి రూ.10 కోట్లు విరాళం ఇచ్చారు. గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఈ భవనాలు నిర్మిస్తారు. అలాగే డీసీసీబీ ఛైర్మన్‌గా మక్కెన మల్లికార్జునరావు, డీసీఎంఎస్ ఛైర్మన్‌గా వడ్రాణం హరిబాబును ప్రభుత్వం నియమించింది.

గుంటూరుకు చెందిన ఎన్నారై పెద్ద మనసు చాటుకున్నారు.. నగరంలో సామాజిక భవనాల నిర్మాణానికి ఏకంగా రూ.4 కోట్ల విరాళం ఇచ్చారు. గుంటూరు జేకేసీ కాలేజీ ఆడిటోరియంలో వీరి సన్మాన కార్యక్రమం నిర్వహించారు డాక్టర్ సూదనగుంట రాఘవేంద్రప్రసాద్, కల్యాణి ప్రసాద్ దంపతుల్ని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వారిని సన్మానించారు. గతంలో వారు క్యాన్సర్ ఆసుపత్రికి రూ.10 కోట్లు విరాళం అందజేశారు.




గుంటూరు పార్లమెంట్ పరిధిలో ఈ భవనాలు నిర్మిస్తారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమం నిర్వహించారు. రాఘవేంద్రప్రసాద్, కల్యాణి ప్రసాద్ దంపతులు మంచి మనసున్న వ్యక్తులన్నారు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్.

రాఘవేంద్రప్రసాద్ అమెరికాలో నేవీలో లెఫ్టినెంట్ కమాండర్‌గా పనిచేశారన్నారు చంద్రశేఖర్. హ్యూస్టన్‌లో ప్రొఫెసర్‌గా బోధించారు.. అలాగే తానా అధ్యక్షుడిగా కూడా పనిచేశారన్నారు. తాను అమెరికాలో ఎదిగే క్రమంలో రాఘవేంద్రప్రసాద్ స్ఫూర్తినిచ్చారన్నారు. రాఘవేంద్రప్రసాద్ తనపై నమ్మకంతో భారీ విరాళం ఇచ్చారని.. దీనికి మరో రూ.50 లక్షలు జత చేస్తామని పెమ్మసాని తెలిపారు. ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు ఉపయోగపడేలా చేస్తాం అన్నారు. చేబ్రోలు, పెదకాకాని, తుళ్లూరు, ఫిరంగిపురం, గుంటూరు రూరల్, ప్రత్తిపాడు, కొల్లిపరలో సామాజిక భవనాలు నిర్మిస్తామని కేంద్రమంత్రి వివరించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ కలిసి రాఘవేంద్రప్రసాద్, కల్యాణి ప్రసాద్ దంపతులను అభినందించారు. వారు సమాజానికి చేస్తున్న సేవను ప్రశంసించారు.

## 'పాపకు ఏమీ కాని ఓ తల్లి'

**అనంతపురం:** అమ్మ రాజీనామా.. ఇది ఒక సినిమా పేరు.. కానీ రియల్ లైఫ్‌లోనూ ఓ తల్లి అమ్మ పదవికి రాజీనామా చేసింది. కొన్ని అనివార్య కారణాలతోనే అమ్మ పదవికి న్యాయం చేయలేకపోతున్నానని.. పొత్తిళ్లలో ఉండాల్సిన తన పసిపాపను తీసుకెళ్లి రోడ్డు పక్కన వదిలేసింది. శిశువుకు చక్కగా స్నానం చేయించి ఓ బేబీ బెడ్‌లో పడుకోబెట్టి రోడ్డు పక్కన ఉంచింది. తాను అమ్మ పదవికి రాజీనామా చేస్తున్నట్లుగా ఓ లేఖను రాసి.. అందులో తన పాపను రోడ్డుపై ఎందుకు అలా అనాథగా వదిలి వెళ్లాల్సి వచ్చిందో వివరించింది. ఆ లేఖలో చివరిగా రాసిన ఐదు పదాలు ఎమోషనల్‌గా ఉన్నాయి. విజయనగరం కాలనీ అది.. అప్పుడే పుట్టిన ఆడ శిశువును రోడ్డు పక్కన వదిలేసి వెళ్లారు. పసికందు ఏడుపు విని అక్కడికి వెళ్లిన స్థానికులు చిన్నారిని అక్కున చేర్చుకున్నారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు పాపను తీసుకెళ్లి ఆస్పత్రిలో చేర్చారు.. ఆ తర్వాత ఐసీడీఎస్ అధికారులు అక్కడికి వచ్చారు. చిన్నారిని తమ సంరక్షణలో ఉంచేందుకు తీసుకెళ్లారు. అయితే శిశువు దగ్గర తల్లిదండ్రులు రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

ఆ లేఖలో.. 'ప్రియమైన మేడం, సార్ గారికి నా నమస్కారాలు.. నా కూతుర్ని నేను పోషించలేను.. మీరే నా కూతురికి ఒక మంచి జీవితం ఇవ్వాలని కోరుకుంటూ.. మీ దగ్గర వదిలి వెళ్లిపోతున్నాను. తన జీవితం బాగుండాలి.. తనని మీరే బాగా చూసుకోవాలని వేడుకుంటున్నాను. నేను చనిపోతున్నాను. నా కూతుర్ని బాగా చూసుకోండి సార్ ప్లీజ్.. ఒక తల్లిగా నా ఆవేదన.. పాపకి ఏమీ కాని ఓ తల్లి' అంటూ ఓ నోట్‌ను ఆ చిన్నారి పాప పక్కనే వదిలేసి వెళ్లారు. పాపను రోడ్డు పక్కన వదిలేసి ఈ లేఖ ఉంచింది ఎవరు అన్న కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు.. దగ్గరలోని సీసీ ఫుటేజ్‌ను పరిశీలించే పనిలో ఉన్నారు. అలాగే అనంతపురం పోలీసులు పాప గురించి ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికుల్ని అడిగి తెలుసుకుంటున్నారు.

# జ్ఞానాపురం చర్చిలో బాలిక మృతి కేసులో బిగ్ ట్విస్ట్..

**విశాఖపట్నం:** విశాఖపట్నంలో ఓ చర్చిలో 11 ఏళ్ల బాలిక అనుమానాస్పదంగా మృతి చెందడం కలకలం రేపింది. గాలి సోకిందని బాలిక తల్లి, అమ్మమ్మ చర్చికి తీసుకెళ్లగా అక్కడ విషాదం చోటుచేసుకుంది. బాలిక నోట్లో గుడ్డు కుక్కి చున్నీతో మూతికి కట్టేయడంతో ఊపిరాడక చనిపోయిందని అనుమానిస్తున్నారు. ఈ కేసులో ఊహించని ట్విస్ట్ ఏమిటంటే, ఆ తరువాత తల్లి, అమ్మమ్మ కూడా బావిలో శవాలై తేలారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపగా.. పోలీసులు విచారణ జరుపుతున్నారు.


ప్రపంచం మొత్తం రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటూ పరుగులు తీస్తోంది. బ్రహ్మ సృష్టికి ప్రతి సృష్టి చేసేంతలా మనిషి తెలివి పెరిగిపోయింది. ఇంతగా అడ్వాన్స్ అవుతున్నా.. రోడ్డుపై నిమ్మకాయ కనిపించగానే ఆగిపోతాం. ఎండు

### బావిలో శవాలై తేలిన తల్లి, అమ్మమ్మ..

మిర్చి, పసుపు, కుంకుమ మనల్ని భయపెడతాయి. ఇది దేనికి సంకేతం.. 5జీ, 6జీ అంటూ పరుగులు పెడుతున్న సమాజంలో.. ఈ మూఢనమ్మకలేంటీ అంటే.. సమాధానం దొరకదు. ఎందుకంటే గ్రామీణ భారతంలోని పరిస్థితులు.. నిరక్షరాస్యత, ఇలా ఎన్నో కారణాలు ఉంటాయి. కానీ కారణాలేవైనా ప్రాణాలు తీసేంతలా మూఢనమ్మకాలు మారుతున్నాయంటే.. ఓ మనిషీ, ఆలోచించాల్సిందే..! విశాఖపట్నం జిల్లాలో జరిగిన ఓ ఘటనతో మూఢనమ్మకాలపై మళ్లీ చర్చ మొదలైంది. విశాఖపట్నం జ్ఞానపురం చర్చిలో ఇటీవల ఓ బాలిక అనుమానాస్పద మృతిలో చనిపోయింది. 11 ఏళ్లబాలిక అనుమానాస్పద స్థితిలో మరణించింది. విజయనగరం జిల్లా డెంకాడకు చెందిన ఓ బాలికకు గాలి సోకిందంటూ ఆమె తల్లి, అమ్మమ్మ జ్ఞానాపురం చర్చికి తీసుకెళ్లారు. అయితే చర్చిలో బాలిక అనుమానస్పద స్థితిలో చనిపోయింది. బాలిక ముఖానికి చున్నీ చుట్టినట్లు, అలాగే ఆమె నోట్లో గుడ్డు కుక్కినట్లు ఆనవాళ్లు కనిపించాయి. దీంతో బాలిక తండ్రి పోలీసులను ఆశ్రయించారు. తనకు తెలియకుండానే బాలికను చర్చికి తీసుకెళ్లారని, ఆమె మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ విశాఖ ఐదో టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు విచారణ మొదలెట్టారు. ఈ క్రమంలోనే బాలిక తల్లి, అమ్మమ్మను సైతం విచారించారు.

అయితే జ్ఞానాపురం చర్చి బాలిక మృతి కేసు అనూహ్యమైన ట్విస్ట్ తిరిగింది. చనిపోయిన బాలిక తల్లి, అమ్మమ్మ.. బావిలో శవమై తేలారు. పోలీస్ కేసుకు భయపడి వీరిద్దరూ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా రాగోలు మండలం గూడెం గ్రామంలోని ఓ బావిలో వీరి మృతదేహాలు కనిపించాయి. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మరోవైపు బాలిక చనిపోవడానికి కూడా తల్లి, అమ్మమ్మ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

బాలికకు గాలి సోకిందని, కరుస్తోందని నోట్లో గుడ్డ కుక్కి, మూతికి వస్త్రాని చుట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఆ బాలిక ఊపిరాడక చనిపోయిందా లేదా మానసిక సమస్యలతో చనిపోయిందా అనే దానిపైనా దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. మరోవైపు బాలిక తల్లిదండ్రులు వేర్వేరుగా ఉంటున్నారని పోలీసులు వివరించారు.





# బరువు తగ్గడమే కాదు గుండెకు కూడా మంచిదే..!

బొబ్బర్లు.. వీటిని కొన్ని ప్రాంతాల్లో అలసంద గింజలని కూడా పిలుస్తుంటారు. బొబ్బర్లతో వడలు, పునుగులు, దోశలు ఇలా రకరకాల వంటలు తయారు చేసుకోవచ్చు. బొబ్బర్లు రుచిగా ఉండటమే కాదు.. పోషకాలు అధికంగా ఉంటాయి. బొబ్బర్లలో ప్రొటీన్లు, ఫైబర్, విటమిన్ ఫోలిక్ యాసిడ్, రాగి, ఐరన్, కాల్షియం, మాంగనీస్, మెగ్నీషియం, సోడియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. బొబ్బర్ల మన డైట్‌లో తరచూ తీసుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

**బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమి కంగా క్యాన్సర్ , స్ట్రోక్, హైపర్ టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక వ్యాధు లను దరిచేరకుండా రక్షిస్తుంది.**

చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది.. బొబ్బర్లు తరచు మన డైట్‌లో చేర్చుకుంటే.. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు కంట్రోల్‌లో ఉంటాయి. వీటిలో కరిగే డైటరీ ఫైబర్, ప్రొటీన్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తం ప్లాస్మాలో ఉన్న చెడు కొలెస్ట్రాల్ మొత్తాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి. బొబ్బర్లలోని ఫైటోస్టెరాల్స్ అనే స్టెరాయిడ్ సమ్మేళనాలు ఉంటాయి. బొబ్బర్లు మన ఆహారంలో చేర్చుకుంటే.. గుండె సమస్యలు, స్ట్రోక్, హైపర్‌టెన్షన్ ముప్పు తగ్గుతుంది. బొబ్బర్ల గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు.. లిపిడ్ ప్రొఫైల్‌కు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అనేక పరిశోధనలు నిరూపించాయి.



షుగర్ పేషెంట్స్‌కు మేలు చేస్తుంది.. బొబ్బర్లలో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. షుగర్ పేషెంట్స్ వారి డైట్ తరచూ బొబర్లు చేర్చుకుంటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచడానికి, డయాబెటిస్ మెల్లిటస్ ముప్పును తగ్గించడానికి సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. బొబ్బర్లలో కొవ్వు, క్యాలరీలు తక్కువగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడ తాయి. వీటిలో సోడియం కంటెంట కూడా తక్కువగా ఉంటుంది. కొలెస్ట్రాల్ కంటెంట్ సున్నా ఉంటుంది. ఇవన్నీ బరువు తగ్గిగంచడానికి , బరువును కంట్రోల్‌లో ఉంచడానికి తోడ్పడతాయి.



గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి.. బొబ్బర్లలోని ఫ్లేవనాయిడ్లు, మెగ్నీషియం, పొటాషియం గుండె కండరాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి ఇన్ఫ్లమేటరీ మార్కర్లను తగ్గిస్తుంది. బొబ్బర్లలో డైటరీ ఫైబర్, ప్రొటీన్ సమృద్ధిగా ఉంటాయి, ఇవి చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్స్, రక్తపోటు స్థాయిలను కంట్రోల్‌లు ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో చాల్లీలో ఫైటోస్టెరాల్ సమ్మేళనాలు కూడా ఉంటాయి, ఇవి శరీరంలో లిపిడ్ ప్రొఫైల్‌ను నిర్వహించడానికి తోడ్పడతాయి. ఈ అనారోగ్యాలకు చెక్ పెడుతుంది.. బొబ్బర్లలో ఉండే మరో మంచి భాగం లిగ్నిన్. ఇది ప్రాథమికంగా క్యాన్సర్ , స్ట్రోక్, హైపర్‌టెన్షన్, బోలు ఎముకల వ్యాధి వంటి అనేక ప్రాణాంతక వ్యాధులను దరిచేరకుండా రక్షిస్తుంది. చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. . బొబ్బర్లలోని అధిక ప్రొటీన్ కంటెంట్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుం ది. చర్మ రంధ్రాలు తెరుచుకొనేలా చేస్తుంది. వాటిలోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ ఎ, సి చర్మ కణాలను రక్షిస్తాయి. తద్వారా మృదువైన, ఆరోగ్యకరమైన చర్మం పొందవచ్చు.

# గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా..



గుడ్లలో ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. పిల్లలు, పెద్దలు ఎక్కువగా తింటారు. కాబట్టి, ఎక్కువగా తీసుకొస్తారు. అయితే, వీటిని ఎక్కువ రోజులు అలానే తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్ పాటించాలి. ఫ్రిజ్‌లో.. సాల్మొనెల్లా బ్యాక్టీరియా గుడ్ల షెల్, లోపల ఉంటుంది. ఈ బ్యాక్టీరియా పెరుగుదల గది ఉష్ణోగ్రత కంటే చల్లగా ఉంటుంది. ఫ్రిజ్లో పెడితే బ్యాక్టీరియా గుడ్డుపైనే కాకుండా మిగతా పదార్థాలపై కూడా వ్యాపిస్తుంది. కాబట్టి, వీటిని ఫ్రిజ్‌లో పెట్టొద్దు. గుడ్డు ఎక్కువకాలం తాజాగా ఉండాలంటే వాటిని ఎక్కువగా కదపడకూ డదు. వెడల్పుగా ఉండే భాగాన్ని పై భాగానికి కొంచెం వెడల్పుగా ఉండే భాగాన్ని కింద భాగాన్ని ఉంచాలి. దీని వల్ల ఎక్కువ కాలం తాజాగా ఉంటాయి.

మనం జనరల్‌గా వంటకి రిఫైండ్ ఆయిల్ వాడతారు. ఈ ఆయిల్‌తో రెండు వారాల పాటు గుడ్డు పాడవ్వకుండా చేయొచ్చు. గుడ్డు పెంకుపై కొద్దిగా వంట నూనె వేయండి. గుడ్లు కనీసం 10 నుండి 12 రోజుల వరకూ తాజాగా ఉంటాయి.



టిష్యూ పేపర్స్.. గుడ్డు ఎక్కువ రోజులు చెడిపోకుండా ఉండాలంటే ఒక్కో గుడ్డుని టిష్యూ పేపర్స్‌తో చుట్టి స్టోర్ చేయండి. దీని వల్ల ఈ గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. ఇలాంటి కొన్ని టిప్స్ పాటిస్తే గుడ్లు ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కాబట్టి, చక్కగా వీటిని ఫాలో అయి గుడ్లని ఎక్కువరోజులు తాజాగా ఉంచుకోవచ్చు.

# నీళ్లు తాగకూడదు..!






ఏదైనా ఆహారం తినేప్పుడు.. నీళ్లు తాగడం సహజం. అయితే, కొన్ని ఆహారపదార్థాలు తినేప్పుడు.. నీరు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. చాలా ఆహార పదార్థాలతో నీరు తీసుకోవడం సురక్షితం కాదని అంటున్నారు, వీటి కారణంగా అజీర్ణం, అసౌకర్యం కలిగే అవకాశం ఉందని అంటున్నారు. నీటితో కలిపి తీసుకోకూడని ఆహారం పదార్థాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

అరటిపండులో కరిగే ఫైబర్ అధికంగా ఉంటుంది. అరటిపండు తినేప్పుడు నీళ్లు ఎక్కువగా తాగితే.. కడుపులోని గ్యాస్ట్రిక్ జ్యూస్‌లు కరిగిపోతాయి. దీని కారణంగా జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని.. అరటిపండ్లు తినేప్పుడు నీళ్లు తాగొద్దని నిపుణులు సూచిస్తున్నారు.

కమల, ద్రాక్షపండ్లు, బత్తాయి, నిమ్మకాయలు వంటి సిట్రస్ పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఈ పండ్లు తినేప్పుడు నీళ్లు తాగితే.. కడుపు అసౌకర్యంగా ఉంటుంది, కడుపు పూర్తిగా నిండిన అనుభూతి ఉంటుంది. వాటిని మితంగా తీసుకోవడం, అవి తిన్న తర్వాత గ్యాప్ ఇచ్చి నీళ్లు తాగడం మంచిది.

పెరుగులో ప్రొబయోటిక్స్ మెండుగా ఉంటాయి. ఇది పేగుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. పెరుగు తిన్న తర్వాత నీళ్లు తాగితే.. ఈ ప్రోబయోటిక్స్ ఎఫెక్ట్ తగ్గుతుంది.

మసాలా ఆహారం, స్పైసీ ఫుడ్స్‌తో నీళ్లు ఎక్కువగా తాగితే.. అసౌకర్యాన్ని కలిగిస్తాయి. నీరు వేడిని వ్యాపింపజేస్తుంది, మంటను మరింత తీవ్రతరం చేస్తుంది. స్పైసీ ఫుడ్స్ తిన్నప్పుడు నోరు చల్లబరచడానికి పాలు, పెరుగు వంటి పాల ఉత్పత్తులు మంచి ఎంపిక.

రైస్‌తో పాటు నీళ్లు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రి యకు అవసరమైన యాసిడ్స్ డైల్యూట్ అవుతాయి. అన్నం తినేప్పుడు నీరు ఎక్కువగా తాగితే.. జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# ప్లాస్టిక్ కప్పుల్లో టీ తాగుతున్నారా..

టీ తాగడం చాలా మందికి ఇష్టం. కానీ, ఎక్కువగా తాగడం వల్ల చాలా సమస్యలు వస్తాయి. రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా తాగడం అంత మంచిది కాదు. దీని వల్ల ఏయే సమస్యలు వస్తాయో పూర్తి వివరాలు తెలుసుకోండి. ఆఫీసులో టీ తాగడం వల్ల శరీరానికి, మనసుకి రీఫ్రెష్‌గా ఉంటుంది. ముఖ్యంగా జాబ్ చేసేవారు రోజుకి రెండు సార్ల కంటే ఎక్కువసార్లు తాగుతారు. బాడీ రిఫ్రెష్ అవ్వడానికి అప్పడ ప్పుడు తాగడం మంచిది కాదు. అదే టీ తాగేటప్పుడు విషయాలను గుర్తుపెట్టుకోవాలి.




ప్లాస్టిక్ కప్స్.. చాలా ఆఫీసుల్లో ఎంప్లాయిస్ టీలు ప్లాస్టిక్ కప్పులో తాగుతారు. అయితే, ఇది అస్సలు మంచిది కాదు. వీటి బదులు సిరామిక్ కప్స్‌లో తాగడం, టంబ్లర్ వాడడం మంచిది. ప్లాస్టిక్ కప్పుల నుండి టీ తాగడం వల్ల పేగుల్లో మైక్రోప్లాస్టిక్ కణాలు చేరతాయి. ముఖ్యంగా రోజుకి రెండు, మూడు సార్లు టీ తాగే వ్యక్తులకి ఇవి తాగిన ప్రతిసారి లోపలికి ప్రవేశించి హాని చేస్తాయి. ఇవి క్యాన్సర్‌కి కారణవుతాయి. ఇది ఇలానే కొనసాగితే మీ ఎండోక్రైన్ వ్యవస్థ దెబ్బతిని, పునరుత్పత్తి వ్యవస్థపై కూడా ఎఫెక్ట్ పడుతుంది. దీనిని బట్టి వంధ్యత్వ సమస్యలు కూడా వస్తాయి.



భోజన సమయంలో.. ఆఫీసులో టీ తాగడం వల్ల చాలా మందికి రిలాక్స్‌డ్‌గా ఉంటుంది. బాగా అలసిపో యినప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. మధ్యాహ్నం భోజనానికి గంట ముందు, గంట తర్వాత టీ తీసుకోకపోవడమే మంచిది. టెంపరేచర్.. మీరు ఆఫీస్‌లో ఏసీ రూమ్‌లో కూర్చుని ఉంటారు. ఆ టైమ్‌లో గోరువెచ్చని టీ తాగడం మంచిది. అయితే, ఆఫీస్ బయట వాతావరణాన్ని గమనించాలి. దీని గురించి చెప్పాలంటే, బయట వేడిగా ఉన్న సమయాల్లో ఎక్కువగా టీ తాగడం మానుకోవాలి.

పంచదార.. మీరు ఆఫీసులో ఎన్నిసార్లు టీ తాగుతున్నారో మాత్రమే మీరు ట్రాక్ చేస్తారు. కానీ, మీరు చక్కెరని కలిపిన ప్రతిసారి అది మీ రోజువారీ కేలరీలని పెంచుతుంది. రోజుకి సగటున తీసు కునే కేలరీలను 2000 అయితే, మీరు ఆఫీసులో రోజుకి రెండు, మూడు కప్పుల టీ తాగిన ప్రతి సారీ కనీసం ఓ చెంచా చక్కెర కలిపినా, ఆ చక్కెర మాత్రమే మీ శరీరానికి 300 కంటే ఎక్కువ కేలరీలను అందిస్తుంది. ఇది ఊబకాయం, రక్తంలో చక్కెర స్థాయిలు, జీవక్రియ వంటి పనితీరుపై ఎఫెక్ట్ చూపిస్తుంది. ఆఫీసులో పనిచేసినప్పుడు కొన్నిసార్లు అలసటగా అనిపించినప్పుడు కప్పు టీ తాగుతారు. అయితే, రోజుకి రెండు కప్పుల కంటే ఎక్కువగా టీ తాగితే నిద్రసమస్యలు రావడం పక్కా. టీలోని కెఫిన్ మనకు రీఫ్రెష్‌మెంట్ ఇచ్చినప్పటికీ రెండు కప్పులకి మించి తాగొద్దని చెబుతున్నారు నిపుణులు.

# ముఖంపై ముడతలు తగ్గుతాయి..





వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు వస్తాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ పాటిస్తే ముడతలు తగ్గుతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకోండి.అందాన్ని పెంచడంలో ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. ముఖ్యంగా ముడతల్ని తగ్గించడంలో కూడా ఇంటి చిట్కాలను వాడొచ్చు. ఇందుకోసం కోడిగుడ్డు తెల్లసొన కూడా హెల్ప్ చేస్తుంది. తెల్లసొన వాడడం వల్ల చర్మంపై ముడతలు తగ్గుతాయి. ఇది చర్మ రంధ్రాల్లోకి చొచ్చుకుపోయి చర్మ రంధ్రాలను క్లీన్ చేస్తుంది. మరి ఈ ఎగ్ మాస్క్ ఎలా ప్రిపేర్ చేయాలి. దీని వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి.

ముడతలు రావడానికి కారణాలు.. సాధారణంగా వయసు పెరిగే కొద్దీ ముడతలు పెరుగుతా యి. స్కిన్ కేర్ లేకపోవడం, హై కెమికల్స్ క్రీమ్స్ వాడడం, పోషకాహార లోపం, హైడ్రేషన్ తగ్గడం వల్లే చిన్న వయసులో ముడతలు వస్తాయి. వీటికి ఇంటి చిట్కాలతో చెక్ పెట్టొచ్చు. ఎగ్ వైట్, కాఫీ మాస్క్..

కావాల్సిన పదార్థాలు... 1 కోడిగుడ్డు తెల్లసొన, కాఫీ పొడి -1 చెంచా, టమాట రసం 2 చెంచాలు, తయారీ విధానం.. ముందుగా గుడ్డు తెల్లసొన బీట్ చేయండి. అందులోనే టమాట రసం, కాఫీ పొడి వేసి బాగా కలపండి. ముందుగా ఫేస్‌ని క్లీన్ చేసి ఓ టవల్‌ని వేడి నీటిలో ముంచి బాగా పిండాలి. టవల్ వేడిగా ఉన్నప్పుడే ముఖంపై పెట్టండి. దీంతో చర్మ రంధ్రాలు ఓపెన్ అవుతాయి. ఇప్పుడు గుడ్డులోని తెల్లసొనని ముఖానికి అప్లై చేసి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. బెనిఫిట్స్.. వారానికి రెండు సార్లు ఈ ఫేస్ మాస్క్ వాడితో చర్మ మలినాలు తొలగిపోయి మృత చర్మ కణాలు తొలగిపోతాయి. చర్మంపై ముడతలు, ఫైన్‌లైన్లని తగ్గిస్తాయి. ఇది క్లియర్ స్కిన్‌ని అందించి మంచి యాయిశ్చరై జింగ్ లక్షణాలను అంది చర్మాన్ని యవ్వనంగా చేస్తుంది. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# వాడుతున్న తేనె మంచిదేనా..?





తేనె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని మనందరికీ తెలుసు. దీనిలో మెండుగా ఉండే.. ఔషధగుణాలు అనేక ఆరోగ్య సమస్యల నుంచి రక్షిస్తాయి. తేనెలో యాంటీఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. తేనె, నిమ్మరసం నీళ్లు తాగడం వల్ల పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. తక్షణ శక్తి లభిస్తుంది. రోగనిరోధకతా పెరుగుతుంది. అయితే, మార్కెట్లో కల్తీ తేనె దందా ఎక్కువైంది. చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల నుంచి సుగర్ సిరప్ తయారు చేసి తేనెలో మిక్స్ చేస్తున్నారు. అడవి తేనె అని చెప్పుకూంటూ రోడ్ల పక్కన అమ్మేవారూ.. తేనె పేరిట బెల్లం పాకాన్ని పిండి ఇస్తున్నారు. అయితే, కల్తీ తేనె ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కల్తీ తేనెను ఇంట్లోనే ఎలా గుర్తించాలో ఈ స్టోరీలో చూద్దాం.

ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి.. వాటర్ డిసోల్యూషన్ టెస్ట్ సహాయపడుతుంది. ఈ టెస్ట్ చేయడానికి, ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ తేనె మిక్స్ చేయండి. ఆ తేనె స్వచ్ఛమైనదైతే.. అది నీటిలో సులభంగా కరగదు.. గ్లాసు అడుగున స్థిరపడుతుంది. ఒకవేళ మీ తేనె నీటిలో సులభంగా కరిగిపోతే.. అది కల్తీదని అర్థం. చాలా కంపెనీలు చెరకు, వరి, మొక్కజొన్న, బీట్రూట్, గోధుమల సిరప్‌లు వేసి తేనె అని నమ్మిస్తున్నారు. ఇవి నీళ్లలో సులభంగా కరుగుతాయి. ఇంట్లోనే తేనె స్వచ్ఛతను గుర్తించడానికి... పేపర్ టవల్ టెస్ట్ సులభమైన పద్ధతి. ఇది చేయడానికి పేపర్ టవల్ షీట్ తీసుకుని దానిపై తేనె వేయండి. తేనె స్వచ్ఛంగా ఉంటే.. పేపర్ టవల్ షీట్ దాన్ని త్వరగా పీల్చుకోలేదు. తేనె చుక్క స్టేబుల్‌గా ఉంటుంది. దాని సహజ స్నిగ్ధత, మందాన్ని ప్రదర్శిస్తుంది. ఒకవేళ పేపర్ టవల్ షీట్ తేనెను త్వరగా పీల్చుకుంటే అది కల్తీ అయ్యిందని అర్థం. దానిలి నీళ్లు, చక్కెర పాకం ఉండొచ్చు. తేనె కల్తీని గుర్తించడానికి.. హీట్ టెస్ట్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. కొంచెం తేనె తీసుకుని.. వేడి చేయండి. స్వచ్ఛమైన తేనె కారామెలైజ్ అవుతుంది, బంగారు రంగులోకి మారుతుంది, మంచి వాసన వస్తుంది. ఒకవేళ తేనె కల్తీదైతే.. తేనె కాలిపోతుంది, కాలిన వాసన వస్తుంది. తేనె రంగు ద్వారా.. దాని స్వచ్ఛతను గుర్తించ వచ్చు. స్వచ్ఛమైన తేనె సాధారణంగా బంగారం, కాషాయం రంగులో ఉంటుంది. తేనె వచ్చే మూలం బట్టి కూడా దాని రంగు కొద్దిగా మారవచ్చు. మీ తేనె చాలా స్పష్టంగా కనిపిస్తే, లేత రంగులో ఉంటే.. దానిలో నీరు, స్వీటెనర్లు యాడ్ చేశారని అర్థం. తేనె కాలక్రమేణా మందంగా మారుతుంది, స్ఫటికలుగా మారుతుంది. ఈ ప్రక్రియ పూర్తిగా సహజమైనది, ఇలా జరిగితే అది స్వచ్ఛమైనదని అర్థం. ఒకవేళ మీ తేనె ఎప్పటికీ స్ఫటికలుగా మారకుండా, ద్రవ స్థితి లోనే ఉంటే.. అది ఉత్పత్తి సమయంలో అధిక వేడి, ప్రాసెసింగ్‌కు గురైందని అర్థం. ఇవి స్ఫటికీకరణకు కారణమయ్యే సహజ ఎంజైమ్‌లు, కణాలను నాశనం చేయ గలవు. వెనిగర్‌ను ఉపయోగించి.. తేనె స్వచ్ఛతను గుర్తించవచ్చు. స్వచ్ఛమైన తేనెకు సహజంగా ఎసిడిక్ స్వభావం ఉంటుంది, వెనిగర్ మాదిరిగానే తక్కువ ఉంటుంది. కాబట్టి ఇది దానితో వెంటనే రియాక్ట్ అవ్వదు. కల్తీ తేనెలో నీరు, చక్కెర యాడ్ చేసి ఉండవచ్చు.

# డెస్క్ బాజ్ చేస్తున్నారా..?

ఆఫీసుల్లో కుర్చీ మీద కూర్చొని పనిచేయడాన్ని మనం సంతోషంగా భావిస్తాం. అయితే గంటల తరబడి కుర్చీకి అతుక్కుపోయి పనిచేయడం మన ఆరోగ్యానికి హాని చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శారీరక శ్రమలేనివారికి, ఎక్కువసేపు కూర్చువడం, డెస్క్ జాబ్ చేసే వాళ్లకు, నిశ్చల జీవనశైలి పాటిస్తున్నవారికి



మతిమరపు వచ్చే ముప్పు ఎక్కవగా ఉంటందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. అయినప్పటికీ జీన్స్, వయస్సు, జీవనశైలి ఎంపికలు, హెల్త్ కండీషన్ కూడా మతిమరపు వచ్చే అవకాశాన్ని ప్రభావితం చేయగలవని నిపుణులు చెబుతున్నారు. అయితే శారీరకంగా చురుగ్గా ఉండే వారితో పోలిస్తే నిశ్చల జీవనశైలి ఉన్న వ్యక్తులకు చిత్తవైకల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని ఒక అధ్యయనం గుర్తిం చింది. శారీరక శ్రమ స్థాయిలతో సంబంధం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం వల్ల చిత్తవై కల్యం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని అధ్యయనం చూపించింది.

ఈ జాగ్రత్తలు తీసుకోండి.. కూర్చునే చోట టేబుల్‌ను బాగా పైకి కాకుండా, కిందకు



కాకుండా సరైన పద్ధతిలో అమర్చుకోవాలి. చేతులపై ఒత్తిడి పడకుండా అవి సేదతీరేలా టేబుల్‌పై ఉంచుకునేలా టేబుల్‌ను అమర్చుకో వాలి. కుర్చీని కూడా బాగా ఎత్తులో కాకుండా, బాగా కిందకు కాకుండా కాళ్లను నేలకు ఆనిం చేలా మాత్రమే కుర్చీ ఉండేలా చూసుకోవాలి. ఎక్కువసేపు కూర్చోకుండా గంట, గంటన్నరకు ఒకసారి లేచి అటూఇటూ నడవాలి. ప్రతిరోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం.

శారీరక శ్రమ లేకపోవడం.. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల శారీరక శ్రమ తక్కువవు తుంది, ఇది డిమెన్షియా ముప్పు పెంచుతుంది. రెగ్యులర్ వ్యాయామం మెదడుకు రక్త ప్రవా హాన్ని ప్రోత్సహిస్తుంది, అభిజ్ఞా పనితీరును మెరుగుపరుస్తుంది. తరచూ వ్యాయామం చేస్తే.. అభిజ్ఞా క్షీణత ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. నిశ్చల ప్రవర్తన పెరుగుతుంది.. విరామం లేకుండా ఎక్కువసేపు కూర్చోవడం నిశ్చల జీవనశైలికి దారి తీస్తుంది. పైన చెప్పినట్లుగా, నిశ్చల ప్రవర్తన అభిజ్ఞా బలహీనత, చిత్తవైకల్యంతో ముప్పుతో ముడిపడి ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

ఉదయం న్యూస్






# కశ్మీర్ ఇండియాదే.. వాళ్ల బ్రెయిన్‌వాష్ కాకుండా చేయాలి: విజయ్ దేవరకొండ

టెర్రరిజం ఏ రూపంలో ఉన్నా మిగిల్చేది నష్టమేనని, పెహల్గాం లాంటి ఘటనలు ఇంకెప్పుడూ జరగకూడదని కథానాయకుడు సూర్య అన్నారు. ఆయన కీలక పాత్రలో కార్తిక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'రెట్రో'. పూజా హెగ్డే కథానాయిక. మే 1న, తమిళ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో చిత్ర ప్రీరిలీజ్ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో మరో కథానాయకుడు విజయ్ దేవరకొండ, దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత నాగవంశీ తదితరులు పాల్గొన్నారు.

**కశ్మీర్ ఇండియాదే.. కశ్మీరీలు మనవాళ్లే!**

ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "పహల్గాంలో జరిగిన ఘటన ఎంతో బాధాకరం. మీ బాధను దగ్గరుండి పంచుకోలేకపోయినా, మేమూ దాన్ని అనుభవిస్తున్నాం. బాధితులకు అండగా నిలబడతాం. కశ్మీర్‌లో జరుగుతున్న దురాగతాలకు కారణం చదువు లేకపోవడమే. వాళ్లందరికీ చదువు చెప్పించి, బ్రెయిన్‌వాష్ కాకుండా ఉండేలా శిక్షణ ఇవ్వాలి. ఇలాంటి చర్యల వల్ల ఏం సాధిస్తారో తెలియదు. కశ్మీర్ ఇండియాదే. కశ్మీరీలు మనవాళ్లే. నేను రెండేళ్ల కిందట అక్కడ షూటింగ్‌కు వెళ్లా. చాలా బాగా చూసుకున్నారు. పాకిస్థాన్‌లో నీళ్లు, కరెంట్ లేక ఇబ్బంది పడుతుంటే, వాటి సంగతి చూసుకోకుండా ఇక్కడకు వచ్చి ఏం చేయాలనుకుంటున్నారో అర్థం కావటం లేదు. పాకిస్థాన్‌పై ఇండియా దాడి చేయాల్సిన అవసరం లేదు. కొన్ని రోజులు పోతే, ఆ దేశ ప్రజలే అక్కడి ప్రభుత్వంపై దాడి చేస్తారు. మనమంతా ఒక్కటిగా కలిసి ఉండాలి. ఎదుటి వ్యక్తిని ప్రేమించటం నేర్చుకోవాలి. మనం జీవితంలో ముందుకు వెళ్లాలంటే అందుకు తాళం చెవి చదువు ఒక్కటే. మనం, మన తల్లిదండ్రులు సంతోషంగా ఉన్నప్పుడే దేశం కూడా ముందుకు వెళ్తుంది"





# నాని ఏ చిత్రం చేసినా అది పక్కా హిట్టని ముందే అర్థమైపోతుంటుంది : రాజమౌళి

"చాలా మంది ఫ్రాంఛైజీలు సృష్టిస్తుంటారు. అవి ఎన్ని రోజులుంటాయి.. ఎక్కడి దాకా వెళ్తాయి ఎవరూ కచ్చితంగా చెప్పలేరు. కానీ, శైలేశ్ 'హిట్: ఫస్ట్ కేస్' అని ప్రకటించగానే.. ఇది ఓ అనంతమైన ఫ్రాంఛైజీలా ముందుకెళ్తూనే ఉంటుంది అందరికీ అర్థమైపోయింది. ఇది నిజంగా అలాగే కొనసాగాలని కోరుకుంటున్నా" అన్నారు దర్శకుడు రాజమౌళి. ఆయన ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగిన 'హిట్: ది థర్డ్ కేస్' చిత్ర విడుదల ముందస్తు వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాని కథానాయకుడిగా శైలేశ్ కొలను రూపొందించిన పాన్ ఇండియా చిత్రమిది. యునానిమస్ పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఈ సినిమా మే 1న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ.. "సాధారణంగా మా సినిమాలకు సంబంధించి ఏమైనా లీక్స్ వచ్చినప్పుడు నాకు చాలా కోపం వస్తుంటుంది. అయితే ఈ మధ్య 'హిట్ 3' ఇంటర్వ్యూ చూస్తున్నప్పుడు తన చిత్ర లీక్స్ గురించి శైలేశ్ ఎంతో పరిణతితో మాట్లాడిన తీరు నన్నెంతో ఆకట్టుకుంది. నిజానికి పోలీస్ కేసులకు అంతం లేదు. వాటితో ఎన్ని చిత్రాలైనా చేసుకుంటూ పోవచ్చు. ఈ 'హిట్' ఫ్రాంఛైజీ అలా కొనసాగాలని కోరుకుంటున్నా. నాని ఏ చిత్రం చేసినా అది పక్కా హిట్టని ముందే అర్థమైపోతుంటుంది.

కానీ, ఆ తర్వాత తన నుంచి ఇంత కన్నా ఎక్కువ రావాలని కోరుకుంటుంటా. గతంలో నేను ఊహించిన దాని కన్నా నాని ఇప్పుడు చాలా ముందుకెళ్లిపోయాడు. కానీ, ఇప్పటికీ నా ఆశైతే తీరదు. తనింకా పైకి ఎదగాలని కోరుకుంటున్నా. కచ్చితంగా ఇది సూపర్ డూపర్ హిట్టవుతుందన్న సంకేతాలు అందుతున్నాయి" అన్నారు. ఈ సందర్భంగా "మహాభారతం'లో నాని ఉంటారా?" అని వ్యాఖ్యాత సుమ రాజమౌళిని ప్రశ్నించగా.. 'కచ్చితంగా.. నాని ఉంటాడన్నది పక్కా" అని బదులిచ్చారు.

# హిట్టు జోడీ.. రెండోసారి





కథానాయకుడు శర్వానంద్ తన తొలి పాన్ ఇండియా చిత్రాన్ని పట్టాలెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. సంపత్ నంది దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాని కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఇందులో శర్వాకు జోడీగా అనుపమ పరమేశ్వరన్ నటించనుంది. ఈ విషయాన్ని చిత్రబృందం శనివారం ప్రకటించింది. 'శతమానం భవతి' తర్వాత శర్వా – అనుపమ కలిసి నటించనున్న రెండో చిత్రమిది. ఇది 1960ల కాలం నాటి ఉత్తర తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగే కథగా ఉంటుంది. ఈ కథకు తగ్గట్లుగానే దీంట్లో అనుపమ మునుపెన్నడూ చూడని రీతిలో రగ్గడ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపించనుంది. దీంట్లో ఆమె పాత్ర కథకు బలాన్ని చేకూర్చేలా ఉండనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఇక ఈ సినిమా కోసం శర్వానంద్ ఇది వరకెన్నడూ చూడని విధంగా సరికొత్తగా మేకోవర్ అయ్యారు. ప్రస్తుతం పూర్వ నిర్మాణ పనుల్లో ఉన్న ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామా త్వరలో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించుకోనుంది. ఈ చిత్రానికి సంగీతం: భీమ్స్ సిసిరోలియో.

# డ్రగ్స్ కేసు.. ఇద్దరు దర్శకుల అరెస్ట్



మాదకద్రవ్యాల వినియోగం ఆరోపణలతో మలయాళ చిత్రపరిశ్రమ కొన్నిరోజులుగా వార్తల్లో నిలుస్తోంది. డ్రగ్స్ తీసుకుంటున్నారనే ఆరోపణలతో ఇప్పటికే నటుడు షైన్ టామ్ చాకో అరెస్టైన విషయం తెలిసిందే. తాజాగా ఇదే పరిశ్రమకు చెందిన మరో ఇద్దరు దర్శకులను ఎక్సైజ్ అధికారులు అరెస్ట్ చేశారు. దర్శకులు ఖలీద్ రెహమాన్, అష్రఫ్ హంజాతోపాటు వారి స్నేహితుడు షలీఫ్‌ను కొచ్చిన్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. దర్శకుల అపార్ట్‌మెంట్‌లో శనివారం అర్ధరాత్రి సోదాలు నిర్వహించారు. కొద్ది మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేశారు.



# త్రీడీలో జగదేకవీరుడు అతిలోకసుందరి




ఈ మధ్య తెలుగులో రీ–రిలీజ్ సినిమాల హవా రెట్టింపయ్యింది. పాత క్లాసిక్ హిట్‌లను 4కె టెక్నాలజీతో కొత్తగా ముస్తాబు చేసి తిరిగి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాయి ఆయా చిత్ర బృందాలు. ఇప్పుడీ కోవలోనే కొత్తగా 'జగదేకవీరుడు అతిలోకసుందరి' త్రీడీ సొబగులద్దుకుని సినీప్రియుల్ని మురిపించేందుకు సిద్ధమవుతోంది. కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు రాఘవేంద్రరావు కలయికలో వైజయంతీ మూవీస్ నిర్మించిన క్లాసిక్ చిత్రమిది. శ్రీదేవి కథానాయిక. మే 9వ తేదీతో ఈ సినిమా విడుదలై 35ఏళ్లు పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో మరోసారి అదే తేదీకి ఈ చిత్రాన్ని 2డీతో పాటు 3డీ వెర్షన్‌లో విడుదల చేసేందుకు చిత్ర వర్గాలు సిద్ధమయ్యాయి. ఈ విషయాన్ని వైజయంతీ సంస్థ సామాజిక మాధ్యమాల వేదికగా అధికారికంగా ప్రకటించింది. ఓ చక్కటి సోషియో ఫాంటసీ కథతో భారీ విజువల్ వండర్‌లా ముస్తాబైన ఈ సినిమా అప్పట్లో బాక్సాఫీస్ ముందు భారీ విజయాన్ని అందుకుంది. ఇప్పుడిది ఇన్నేళ్ల తర్వాత త్రీడీలో రానుండటం ప్రేక్షకుల్లో ఆసక్తిరేకెత్తిస్తోంది.

# 'ఇతడు ఎన్నో బాయ్‌ఫ్రెండ్' అని అడిగేవారు

నటి శ్రుతిహాసన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తల్లిదండ్రుల విడాకులు, కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న అవమానాలతోపాటు రిలేషన్‌షిప్ గురించీ మాట్లాడారు. తన గత ప్రేమ కథలను బహిర్గతం చేశారు. సరైన ప్రేమను పొందడంలో తాను ఎన్నోసార్లు విఫలమయ్యానని చెప్పారు.

"జీవితంలో ఇలాంటి పని ఎందుకు చేశానా.. అని బాధపడిన సందర్భాలు పెద్దగా ఏమీ లేవు. కానీ, నాకెంతో ఇష్టమైన వారిని కొన్నిసార్లు బాధపెట్టాను. అనుకోకుండా అది జరిగినప్పటికీ.. అలా చేయకుండా ఉండాల్సిందనే భావన ఎప్పటికీ ఉంటుంది. జీవితాంతం వారికి క్షమాపణలు చెబుతూనే ఉంటా. జీవితంలో ప్రతి ఒక్కరికీ ఒక విఫల ప్రేమగాథ ఉంటుంది. మాజీ భాగస్వామి వల్ల మనం ఎన్నో విషయాలు అర్థం చేసుకుంటాం. నాక్కూడా అలాంటి బ్రేకప్ స్టోరీలు ఉన్నాయి. బ్రేకప్ అయ్యాక దాని గురించి ఎక్కువగా ఆలోచించకుండా ఉంటా. నా లవ్‌స్టోరీలను ఉద్దేశించి చాలామంది మాట్లాడుతుంటారు. 'ఇతడు ఎన్నో బాయ్‌ఫ్రెండ్?' అని అడుగుతుంటారు. వాళ్లకు అర్థం కాని విషయం ఏమిటంటే.. వారి దృష్టిలో అది కేవలం నంబర్ మాత్రమే.. కానీ, నాకు అలా కాదు. నేను కోరుకున్న ప్రేమను పొందడంలో అన్నిసార్లు విఫలమవుతున్నానని అర్థం. అది నన్ను బాధ పెడుతుంది. ఎందుకంటే నేనూ మనిషినే కదా" అని శ్రుతి హాసన్ చెప్పారు. బ్రేకప్ అయినంత మాత్రాన ఆ వ్యక్తిని తాను తప్పుపట్టనని చెప్పారు. మనిషి మారడం సహజమన్నారు.

# 'ఈడీ' విచారణ.. సమయం కోరిన మహేశ్‌బాబు



ప్రముఖ నటుడు మహేశ్‌బాబు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి లేఖ రాశారు. షూటింగ్ ఉన్నందున సోమవారం విచారణకు హాజరు కాలేకపోతున్నట్టు అందులో పేర్కొన్నారు. మరో తేదీ కేటాయించాలని ఈడీ అధికారులకు విజ్ఞప్తి చేశారు. సాయిసూర్య డెవలపర్స్, సురానా ప్రాజెక్టు కేసుల్లో కొన్ని రోజుల క్రితం మహేశ్‌బాబుకు ఈడీ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ రెండు సంస్థలకు ఆయన ప్రచారకర్తగా ఉన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ఇన్‌ఫ్లుయెన్స్ చేశారనే అభియోగంపై ఈడీ నోటీసులు జారీ చేసింది.

# నవ్విస్తూ.. భయపెడుతూ

'శుభం'తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి సమంత. ఇది ఆమె సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రం మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం ఈ చిత్ర ట్రైలర్‌ని విడుదల చేశారు. ఆ ప్రచార చిత్రంలో కనిపించిన సన్నివేశాల్ని బట్టి.. ఇది వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లుగా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. ఈ సినిమాకి సంగీతం: క్లింటన్ సెరెజో, నేపథ్య సంగీతం: వివేక్ సాగర్, ఛాయాగ్రహణం: మృదుల్ సుజిత్ సేన్.




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,